# నేటిధాత్రి

నిఖార్సయిన వార్తల నిజరూపం

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

వరంగల్ | బుధవారం | 04-08-2021 | సంపుటి : 17 | సంచిక : 103 | పేజీలు : 10 | రూ॥ 5.00


## 24 గంటల్లో 609 కొత్త కేసులు



2లో..

## ఈటలపై మానవత్వం లేకుండా ఆరోపణలు



2లో..

**హైదరాబాద్,నేటిధాత్రి:** మాజీ మంత్రి, భాజపా నేత ఈటల రాజేందర్‌పై మానవ త్వం లేకుండా ఆరోపణలు చేస్తున్నారంటూ భాజపా ఎమ్మెల్యే రఘునందన్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈటల రాజేం దర్‌కు ఆస్పత్రిలో ఆపరేషన్ జరిగితే.. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న హరీశ్‌రా వు మానవత్వం మర్చిపోయి మాట్లాడుతున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో రఘునందన్ మీడియాతో మాట్లాడారు. డ్రామాకు పర్యాయపదమే తెరాస అని వ్యాఖ్యానించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో భాగంగా కేసీఆర్ దీక్ష చేసిన సమయంలో అసలు డ్రామా చేసిందే హరీశ్‌రావు అని

# అసైన్డ్‌లో అపార్టుమెంట్..?-2

## జిహెచ్‌ఎంసిలో ఇప్పటికీ బొంతు చెప్పిందే వేదమట?

- బొంతును పార్టీనుంచి స్పస్పెండ్ చేస్తారా? : ఆర్‌ఎస్‌పీ నాయకుడు శివాజీ ప్రశ్న
- అసైన్డ్ లీగల్ ఎలా అయ్యింది..?
- బొంతు అక్రమాలపై విచారణకు పెరుగుతున్న డిమాండ్
- అపార్టుమెంటు కూల్చుతారా?
- సామాన్యులకో న్యాయం..బొంతుకో న్యాయమా?
- ఓ వైపు దళిత బంధు అమలుకు సిద్ధపడుతూ, దళితుల భూములను లాక్కున్నవారిని ఏం చేస్తారు?
- ఐదేళ్లలో వేల కోట్లు అక్రమాలకు పాల్పడ్డారనే అరోపణలు
- భూమి తిరిగి దళితులకు ఇచ్చేయాలని ప్రజాసంఘాల డిమాండ్
- స్పందించకుంటే నిరాహార ధీక్ష : రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ కో కన్వీనర్- కౌడిగాని శివాజీ



బొంతు రామ్మోహన్ - కార్పోరేటర్ శ్రీదేవి



కట్టా రాఘవేంద్రరావు
చీఫ్ ఎడిటర్ (విష్లేషణ కర్త)
8297779999,9908658888

**హైదరాబాద్,నేటిధాత్రి:** ఆత్మ గౌరవ తెలంగాణ అంటే ఇదేనా? దళితులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను కాపాడాల్సిన స్థానంలో వున్న వాళ్లే అసైన్డ్ ల్యాండ్‌లను రిజిస్ట్రేషన్ చేయించుకొని, అక్రమంగా దందాలు నడిపిస్తూ, అప్పార్టుమెంట్లు కట్టుకోవడానికేనా? ఆస్థులు కూడబెట్టుకోవడానికేనా? అమాయికులను మోసం చేయడానికేనా? వారిని బెదిరించేందుకేనా? అరవై ఏళ్ల తెలంగాణ గోస పోగొట్టింది ఇందుకేనా? పరాయి వాడు దోచుకుంటున్నాడని పోరాటం చేసి, తెలంగాణ తెచ్చుకున్నది మన వాళ్లే దోచుకోవడానికా? దోచుకుంటే చూస్తూ వుండడానికేనా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఓ వైపు తెలంగాణలో దళితుల స్వావలంబన కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ వారి జీవితాల్లో వెలుగులు తీసుకురావాలని చూస్తుంటే, పార్టీలో కొందరు నాయకులు మాత్రం ఆ లక్ష్యాలకు తూట్లు పొడుస్తున్నారు. దళితులను వేధిస్తున్నారు. వారి నుంచి స్థలాలు లాక్కుంటున్నారు. వాటిని లీగలైజ్ చేసుకుంటున్నారు. కోట్లు వెనకేసుకుంటున్నారు. ఎక్కడ అమాయకులు వుంటారో, అక్కడ వారికున్న స్థలాలపై కన్నేస్తున్నారు. తన కలలు గన్న తెలంగాణ ఆవిష్కరణ కోసం ముఖ్యమంత్రి తెస్తున్న పథకాలను ప్రజల్లోకి మరింత తీసుకెళ్లి, ప్రజల్లో చైతన్యం నింపి, వారి జీవితాల్లో వెలుగులు నింపాల్సిన స్థానంలో వున్నవారే వారి ఇంటిదీపాలు ఆర్పేస్తుంటే అడిగేవారే లేరా? అని బోరుమంటున్నారు. సామాన్యులు అడగలేక, అన్యాయాలను సహించలేక, ఎదిరించలేక, తన ఆవేదన, ఆక్రందన అరణ్య రోధనౌతుందని మధనపడుతున్నారు.

### బొంతును పార్టీనుంచి ఎందుకు సాగనంపడంలేదు?

రాష్ట్రంలో దళిత అభ్యున్నతి కోసం అందరూ మాట్లాడుకుంటున్న తరుణంలో దళితులకు చెందని భూమిని కాపాడాల్సిన స్థానంలో వున్న బొంతు రామ్మోహన్ అసైన్డ్ ల్యాండ్‌లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నాడని తెలిసినా, తెరాస ఎందుకు ఉపేక్షిస్తోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆధారాలతో సహా ప్రభుత్వానికి అనేక పిర్యాధులు కూడా వెళ్లాయి. అయినా అటు ప్రభుత్వం నుంచిగాని, ఇటు పార్టీనుంచి గాని స్పందన లేకపోవడాన్ని సొంత పార్టీ నేతలు కూడా తప్పుపడుతున్నారు. ఇలా ఉపేక్షిస్తే, అందరూ ఇదే దారిలో నడిచే అవకాశం వుంటుందని ఇది పార్టీకి ఎంత మాత్రం మంచిది కాదని, ముఖ్యమంత్రి కేసిఆర్‌కు తలవంపులు తేవడమే అని పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు.

### ఐదేళ్లలో ఎంత సంపాదనో?

ఒక సామాన్యుడు. తెలంగాణ ఉద్యమ సమయంలో కనీసం ఇంటి కిరాయి కూడా కట్టలేని స్థితినుంచి నగరంలో ముప్పై నలభై ఏళ్లనుంచి రాజకీయం చేస్తూ, మంత్రులు, ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారి సంపాదనను ఐదేళ్లలో రామ్మోహన్ మించిపోయారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పార్టీలో కూడ బొంతుపై చర్చ జరగని సందర్భంలేదని చెప్పుకుంటున్నారు. ఆయన సంపాందిచినంత మరే నాయకుడు కూడా సంపాదించలేదన్న మాట కూడా వినిపిస్తోంది. ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కేటిఆర్‌ల నమ్మకాన్ని వమ్ము చేస్తున్నాడన్న చర్చ పార్టీలో సాగుతోంది. పైగా ఇలాంటి చర్చ ఆయనతో ఎవరైనా తెచ్చినా అవి నావి కాదంటూ, తనను నమ్మిన పెద్దల పేర్లు చెబుతున్నాడన్న మాటలు కూడా వినిపిస్తున్నాయి. అందుకే ఆయన అలిగినా, ఇలాంటి కార్యక్రమాలు చేసినా చూసీ చూడనట్లు పోతున్నారా? అన్న అనుమానం కలిగేలా ఆయన వ్యవహరిస్తునాన్నరన్న మాటలు కూడా వినిపిస్తున్నాయి.

### సామాన్యులకు ఒక న్యాయం, బొంతుకు ఒక న్యాయమా?

సాక్ష్యాత్తు మేయర్‌గా పనిచేసిన కాలంలో బొంతు రామ్మోహన్ అక్రమ కట్టడాలపై కొరఢా ఝుళిపిస్తున్నామని ప్రభుత్వ ఆదేశాల మేరకు కూల్చి వేస్తున్నామని సామాన్యుల ఇండ్లను కూల్చిన సందర్భాలు నగరంలో అనేకం వున్నాయి. కోకాపేటలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలే కాదు, రామాంతాపూర్ లాంటి ప్రదేశాల్లో కూడా సామాన్యులను కూడా ఇబ్బందులకు గురిచేసిన సందర్భాలున్నాయి. మరి అసలే దళితుల భూమి. అందులోనూ ప్రభుత్వం వారికి ఇచ్చిన భూమి. కొనడానికి, అమ్మడానికి వీలులేని భూమి. రెండు వేల గజాలు ఒక మేయర్‌గా ఎలా కొనుగోలు చేశారు? దాన్ని ఎలా లీగల్‌గా మార్చుకున్నారు. ఎంత పదవిలో వుంటే మాత్రం చట్టం చుట్టమౌతుందా? తప్పులు ఒప్పులైపోతాయా? అక్కడ చేసిన నిర్మాణం సక్రమమౌతుందా? మరి దాన్ని కూల్చేస్తారా? అదే దళితుల కు అప్పగిస్తారా? ఇందుకు సహకరించిన అధికారులను శిక్షిస్తారా? అన్న ప్రశ్నలు వినిపిస్తు న్నాయి. ప్రభుత్వం ఇలాంటి అక్రమా లను చూస్తూ వెళ్తే, ఇక దళితుల భూములకు రక్షణ ఎలా వుంటుందని ప్రజలు అడు తున్నారు.



### ఇప్పటికీ బొంతు చెప్పిందే వేదమట?

ఇది ప్రభుత్వ పెద్దలకు తెలియక జరుగుతుందా? లేక తెలిసే జరుగుతుందా? అన్నది పార్టీ శ్రేణులకే అర్థం కాకుండా వుందట. పార్టీని నమ్ముకొని నగరంలో తెలంగాణ ఉద్యమ కాలంనుంచి పనిచేస్తున్న వారికి లేని ప్రాధాన్యత బొంతుకు ఇవ్వడంతో తమకు కనీస గుర్తింపు లేకుండాపోయిందని బాధపడుతున్నవారు వున్నారు. నగరంలో ఒకప్పుడు నాయకులుగా చెలామణి అయిన వారు కూడా ఇప్పుడు ఏ పని కావాలన్నా బొంతును కలిస్తే తప్ప, ఆయన చెబితే తప్ప పనులు జరగడం లేదన్న అసంతృప్తిని అనేక మంది నాయకులు వ్యక్తం చేస్తున్నారు. న్యాయంగా జరగాల్సిన పనులను పక్కన పెట్టి, తమ లాంటివారికి పనులు చేయాల్సిన తరుణంలో ఎక్కడైతే అక్రమాలకు తావిచ్చే పనులున్నాయో? అక్కడ ఎంత వస్తుందన్న లెక్కలేసుకుంటూ, పార్టీ వ్యతిరేకులకు కూడా పనులు చేస్తున్నారన్న విమర్శలున్నాయి. అటు ప్రభుత్వాన్ని, ఇటు నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారంటున్నారు. బొంతు రామ్మోహన్ చెప్పిండంటే ఆ పని చేయాల్సిందేనట. అంతే..అధికారులకు మరో ఆప్షన్ లేదట. అంతలా హవా నడుస్తున్నా, పార్టీ మీద అలక మళ్లీ ఎప్పుడూ వుంటూనే వుంటుందని అనే వారు అంటున్నారు. ఒకానొక దశలో ఆయన రాజకీయ మూలాలైన పార్టీవైపు వెళ్లేందుకు కూడా ఆలోచన చేసినట్లు పార్టీలో చర్చలున్నాయి. ఆయన విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లోకి వచ్చిన పార్టీ వైపు కొన్ని రోజుల క్రితం చూసి, కొందరు పెద్దల సూచనల మేరకు ఆగిపోయినట్లు తెలుస్తోంది. ఎప్పుడైతే మళ్లీ తెరాసకు వరుస విజయాలు వస్తున్నాయో? అప్పటినుంచి తన ఆలోచన వెనక్కి తీసుకున్నాడని అంటున్నారు. ఇలాంటి అవకాశవా దులకు, ప్రభుత్వాన్ని, నమ్మిన పెద్దలను మోసం చేసేవారిని పార్టీ కూడా ఓ కంట కనిపెట్టాలని, వారి అడుగు లను పసిగట్టాలని పార్టీలో చాలా మంది కోరుతున్నారు. ఆయన బాధితులు చెబుతున్న మాటలైతే కోకొల్లలు.

### ప్రభుత్వం స్పందించకపోతే ఆమరణ దీక్ష చేపడతాం: కైడిగాని శివాజీ



అక్రమంతా దళితులనుంచి అసైన్డ్ భూమిని లాక్కొని, అప్పార్టుమెంటు నిర్మాణం చేస్తున్న బొంతు మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌పై చర్యలు తీసుకోకపోతే దాని ముందే ఆమరణ దీక్ష చేపడతానని రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ కో- కన్వీనర్ కౌడిగాని శివాజీ హెచ్చరించారు. తప్పు చేస్తే తన కూతురైనా, కుమారుడైనా ఉపేక్షించనని చెప్పిన ముఖ్యమంత్రి కేసిఆర్, దళితుల భూమిని కైవసం చేసుకున్న బొంతు రామ్మోహన్ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. లేని పక్షంలో తమ పార్టీ పెద్దఎత్తున పోరాటం చేయడమే కాదు, ఆమరణ నిరసన కూడా చేపడతా మన్నారు. నగరంలో అత్యంత విలువైన భూమి దళితుల చేతుల్లో వుండొద్దా? వుంటే వాటిని లాక్కోవడమేనా? అదే ఉన్నత వర్గాలకు చెందిన భూములను కొల్లగొట్టే ధైర్యం చేస్తారా? వారి నుంచి అక్రమంగా లాక్కోగలరా? పేదలంటే అంత చిన్న చూపా? ముఖ్యంగా దళితులపైనే అధికారం వుందని ప్రతాపం చూపిస్తారా? అమాయకులను చేసి రెండు వేల గజాలు భూమిని తీసుకోవడం నేరం కాదా? చేతిలో అధికారం వుందని ఎలా లీగలైజ్ చేసుకుంటారని శివాజీ ప్రశ్నించారు. తెలంగాణ వచ్చాక గతంలో జరిగినట్లు ఎలాంటి భూ ఆక్రమణలు వుండవని ప్రజలు అనుకుంటే, కొందరు స్వార్థపరులైన నాయకులు సాగిస్తున్న అక్రమ భూ దందాతో తెలంగాణ సమాజంలో దళితుల భూములకు రక్షణ లేకుండాపోతోంది. ఇలాంటి వారిని ముఖ్యమంత్రి కేసిఆర్ ఉపేక్షించొద్దని శివాజీ సూచించారు.

# పోలీస్ శాఖలో లైంగిక వేదింపుల కలకలం

## మహబూబాబాద్ అర్బన్ ఎస్సైపై మహిళా ట్రైనీ ఎస్సై పిర్యాధు



- దళిత యువతి కావడం నా బిడ్డ నేరమా: తల్లిదండ్రులు
- అడవిలోకి తీసుకెళ్లి బలత్కారం చేశాడు: ట్రైనీ ఎస్సై
- ఘటనపై సీపీ తరుణ్ జోషి సీరియస్
- ఆరెస్ట్‌కు ఆదేశించినట్లు సమాచారం...?
- ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో,నేటిధాత్రి:** మహిళలపై లైంగిక వేదింపులు జరగకుండా, జరిగినా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అత్యంత గొప్ప స్థానంలో ఉండి అత్యంత నీచమైన దారుణానికి ఓ ఎస్సై ఒడిగట్టిన్లు తెలియడంతో యావత్తు పోలీస్ శాఖతో పాటు వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఉలిక్కిపడ్డారు. సామాజిక న్యాయం , ప్రజలకు న్యాయాన్ని అందించడానికి కృషి చేయాల్సిన శాఖలోనే ఎస్సైగా శిక్షణ పొందుతున్న దళిత యువతి ఈ అమానుషానికి బలికావడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారి తీసింది. ఓ వైపు ప్రభుత్వం దళిత అభ్యున్నతి కోరకు అనేక కార్యక్రమాలు చేపడుతున్న తరుణంలో దళిత శిక్షణా అధికారిపై ఇలాంటి దారుణం జరగడం పట్ల మహిళలతో పాటు , దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. వివరాల్లోకి వేళితే వరంగల్ కమిషనరేట్ పరిధిలో లైంగిక వేధింపుల ఘటన కలకలం రేపింది. మహబూ బాబాద్ జిల్లా అర్బన్ ఎస్సై శ్రీనివాసరెడ్డి.. తనను లైంగికంగా వేధించాడని మహిళా ట్రైనీ ఎస్సై పోలీస్ కమిషనర్ తరుణ్‌జోషికి ఫిర్యాదు చేసింది. ఎస్సై ట్రైనిం గ్‌పేరుతో తనపై అత్యాచారం చేశాడని కన్నీటి పర్యంతమయ్యింది. కాగా, ప్రజలను కాపాడాల్సిన అధికారిపైనే.. ఫిర్యాదు రావడంతో

2లో..

# నేడు వాసాలమర్రికి సీఎం కేసిఆర్

- 130 మంది దళితులతో సమావేశం
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు



**హైదరాబాద్,నేటిధాత్రి:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని వాసాలమర్రి గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు పర్యటించనున్నారు. ఇటీవల వాసాలమర్రిలో గ్రామస్తులతో సహపంక్తి భోజనం చేసిన సీఎం కేసీఆర్ ఆ తర్వాత గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మరో 20సార్లు అయినా వాసాలమర్రికి వస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రేపు గ్రామాన్ని సందర్శించనున్నారు. ఇంతకు ముందు జూలై 9న గ్రామ పర్యటనకు సిద్ధమైనా.. వాయిదా పడింది. సీఎం గ్రామంలోని దళితవాడలో పర్యటించడంతోపాటు రైతువేదికలో 130 మందితో సమావేశం కానున్నారు. గ్రామానికి సీఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమవగా.. గ్రామంలో సందడి వాతావరణం నెలకొన్నదని పార్టీ నేతలు చెబుతున్నారు.

# పార్లమెంట్ స్థానాల వారీగా పని విభజన



**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) వర్కింగ్ ప్రెసిడెంట్లకు పార్లమెంట్ స్థానాల వారీగా పని విభజన చేశారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అనుబంధ సంఘాలను కలుపుతూ బాధ్యతలు ఇచ్చారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు గీతారెడ్డి, అంజన్‌కుమార్ యాదవ్, అజహరుద్దీన్, జగ్గారెడ్డి, మహేశ్‌కుమార్ గౌడ్‌కు రేవంత్ బాధ్యతలు అప్పగించారు. గీతారెడ్డికి సికింద్రాబాద్, నల్గొండ, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలతో పాటు పార్టీ అనుబంధ విభాగాలు ఎన్‌ఎస్‌యూఐ, మేధావుల విభాగం, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్

# 2026 తర్వాతే నియోజకవర్గాల పునర్విభజన



- కాంగ్రెస్ ఎంపీ ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానం
- 2031లో ఉనికిలోకి రానున్న నూతన నియోజకవర్గాలు

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన 2026 తర్వాత మాత్రమే జరగనున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. 2026లో జనాభా లెక్కలు ప్రచురించబడిన తర్వాత ప్రతి రాష్ట్ర అసెంబ్లీలోని సీట్ల సంఖ్య సర్ధుబాటు చేయబడుతుందని పేర్కొంది. జమ్ముకశ్మీర్‌తో పాటు తెలంగాణలో నియోజకవర్గాలను ఒకేసారి పునర్విభజన చేసేందుకు కేంద్రం ఏమైనా ఆలోచిస్తుందా అన్న మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడు రేవంత్ రెడ్డి ప్రశ్నకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యా నంద రాయ్ సమాధానమి చ్చారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీ కరణ చట్టం, 2014 ఇంటర్-అలియా సెక్షన్ 26 (1) ప్రకారం, రాజ్యాం గంలోని ఆర్టికల్ 170లో ఉన్న నిబంధనలకు లోబడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్థానాల సంఖ్య 175 నుంచి 225కి అదేవిధంగా తెలంగాణ శాసనసభ స్థానాల సంఖ్య 119 నుండి 153 కి పెంచాలి. దీనిపై కేంద్ర మంత్రి స్పందిస్తూ దేశంలోని మిగతా రాష్ట్రాలతో పాటు 2026 తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల్లోని నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడానికి కేంద్రం ఆసక్తిగా ఉందన్నారు. దీని ప్రకారం నూతన నియోజకవర్గాలు 2031కి ముందు

నేటిధాత్రి
Page : 2
04-08-2021 బుధవారం

# పోలీస్ శాఖలో లైంగిక వేధింపుల కలకలం

మొదటి పేజీ తరువాయి

పోలీస్ అధికారులు దీన్ని సీరియస్‌గా తీసుకున్నారు. కాగా, దీనిపై స్పందించి పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి పూర్తి స్థాయిలో దర్యాప్తునకు ఆదేశించారు. ఆరోపణలు రుజువైతే ఎస్ఐపై కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. అయితే, పోలీసులు ఈవార్తను బయటకు పొక్కనీయకుండా దాస్తున్నారని బాధిత యువతి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఈ వార్త పోలీస్‌శాఖలో సంచలనంగా మారింది.మహబూబాబాద్ జిల్లా మరిపెడ ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డిపై లైంగిక వేధింపుల ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. తనపై ఎస్ఐ అర్ధరాత్రి అత్యాచారం చేశారని దళిత ట్రైనీ ఎస్ఐ వరంగల్ సీపీకి ఫిర్యాదు చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. నిన్న రాత్రి తనను అడవిలోకి తీసుకు వెళ్లి బలత్కారం చేసినట్లు కుటుంబసభ్యులతో కలిసి సీపీ కార్యాలయానికి వచ్చిన బాధితురాలు ఆరోపించింది. దళిత యువతి కావడమే తన బిడ్డ చేసిన పాపమా? అని కుటుంబ సభ్యులు రోధిస్తున్నారు. తనకు న్యాయం జరగకుంటే ఉద్యోగానికి రాజీనామా చేస్తానని చెప్పింది. దీంతో వరంగల్ సీపీ తరుణ్ జోషి ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

### ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు

**మహబూబాబాద్ జిల్లా మరిపెడ ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో ఎస్ఐను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. తనను ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి లైంగికంగా వేధించినట్లు అదే పోలీసు స్టేషన్‌కు చెందిన మహిళా ట్రైనీ ఎస్ఐ ఇవాళ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది.**

# 24 గంటల్లో 609 కొత్త కేసులు

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణలో గడిచిన 24 గంటల్లో 1,08,921 కరోనా పరీక్షలు నిర్వహించగా.. 609 కొత్త కేసులు నమోదయ్యాయి. దీంతో రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన పాజిటివ్ కేసులు 6,46,606కు చేరింది. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బులెటిన్ విడుదల చేసింది. 24 గంటల వ్యవధిలో నలుగురు బాధితులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఇప్పటివరకు రాష్ట్రంలో మృతి చెందిన వారి సంఖ్య 3,811కి చేరింది. ఒక్కరోజు వ్యవధిలో 647 మంది కోలుకోవడం ద్వారా రాష్ట్రంలో కోలుకున్న వారి సంఖ్య 6,34,018కి చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 8,777 యాక్టివ్ కేసులున్నట్లు ఆరోగ్య శాఖ తెలిపింది.

# ఈటలపై మానవత్వం లేకుండా ఆరోపణలు

మొదటి పేజీ తరువాయి

వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పొద్దన్న అల్లుడు, సాయంత్రం మామ.. ఆడిన డ్రామాలో యువత బలి అయ్యారని విమర్శించారు. కౌశిక్ రెడ్డికి ఆగమేఘాల మీద ఎమ్మెల్సీ ఇవ్వాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. తెలంగాణ కోసం పోరాటం చేసి ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతాచారి తల్లి ఎక్కడికి పోయిందని నిలదీశారు. కాంగ్రెస్, తెరాస రెండూ కవల పిల్లల్లాంటివని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ సమావేశాల కారణంగా బండి సంజయ్ యాత్ర వాయిదా పడిందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. హుజూరాబాద్ ఉప ఎన్నిక తర్వాత ఎవరి భవిష్యత్ ఏంటో తేలుతుందన్నారు.

# పార్లమెంట్ స్థానాల వారీగా పని విభజన

మొదటి పేజీ తరువాయి



కాంగ్రెస్ బాధ్యతలను అప్పగించారు. అంజన్‌కుమార్ యాదవ్‌కు నిజామాబాద్, మహబూబాబాద్, మెదక్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాలు.. యువజన కాంగ్రెస్, మైనారిటీ, మత్స్యకార విభాగాలను అప్పజెప్పారు. అజహరుద్దీన్‌కు ఆదిలాబాద్, జహీరాబాద్, మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గాలతో పాటు సోషల్ మీడియా బాధ్యతలు కట్టబెట్టారు. జగ్గారెడ్డికి ఖమ్మం, వరంగల్, భువనగిరి, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాలతో పాటు మహిళా కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ, కార్మిక విభాగం బాధ్యతలు అప్పగించారు. మహేశ్‌కుమార్ గౌడ్‌కు మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గాలతో పాటు ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, సేవాదళ్ విభాగాలను అప్పజెప్పారు.

# పర్యాటకులు 3 రోజులు ఉండేలా అన్ని వసతులు కల్పించాలి



**ములుగు,నేటిధాత్రి:** జిల్లాలోని పాలంపేట గ్రామంలో కొలువైన రుద్రేశ్వర స్వామి దేవాలయం రామప్ప కు యునెస్కో గుర్తింపు వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి వి .శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర గిరిజన సంక్షేమం, స్త్రీ–శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, ములుగు ఎమ్మెల్యే ధనసరి అనసూయ (సీతక్క) మంగళవారం శ్రీ రుద్రేశ్వరుణ్ణి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రామప్ప దేవాలయం అంతా పరిశీలించి, ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయితిరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, రామప్పను ప్రపంచ పటంలో గుర్తించే విధంగా యునెస్కో గుర్తింపు రావడంతో, ప్రపంచ స్థాయిలో ఖ్యాతి వచ్చిందన్నారు. ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్ గా చేసే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉందన్నారు. ప్రాంత అభివృద్ధికి స్థానికుల సహకారం ఎంతో అవసరమని ఆయన అన్నారు. భూసేకరణ 27ఎకరాలు చేయాల్సి ఉందని, ఇందుకు రైతులు సహకరించాలని అన్నారు. భూములు కోల్పోయిన వారందరికీ న్యాయం చేస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఇప్పటికే పర్యాటకుల రద్దీ పెరిగిందని, విదేశాలనుండి వచ్చే పర్యాటకులు 3 రోజులు ఉండేలా అన్ని వసతులు కల్పించాలని మంత్రి అన్నారు. రామప్ప దేవాలయానికి గుర్తింపు వస్తే పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని, ఈ ప్రాంత భవిష్యత్తు మారుతుందని ముఖ్యమంత్రి వెంటపడి, యునెస్కో గుర్తింపు కోసం ప్రయత్నం చేశారని ఆయన అన్నారు. 17 దేశాలు అనేక ప్రశ్నలు వేస్తే వాటికి సమాధానం ఇచ్చి, అడిగినవన్ని చేసి దీనికి యునెస్కో గుర్తింపు వచ్చే విధంగా చేశామని, ఇది ఈ ప్రాంతానికి, రాష్ట్రానికి, దేశానికి గర్వ కారణమని ఆయన అన్నారు. మరింత అభివృద్ధికి నిధులు కేటాయించి ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు. కాకతీయ హెరిటేజ్ టూరిస్ట్ సర్క్యూట్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉందని, దీనిని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళి ఏర్పాటుకు కృషి చేస్తామని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా పర్యటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, వందల వేల సంవత్సరాల నుండి ఉన్న వారసత్వ చరిత్ర గల ఈ ప్రాంతం తెలంగాణ వచ్చేంతవరకు గుర్తింపు రాలేదని, తెలంగాణ తెచ్చిన నాయకుడు ఈ యొక్క ఖ్యాతినీ కల్పించారని అన్నారు. ఎన్నో పథకాలకు మన రాష్ట్రాన్ని ఒక ప్రయోగశాలగా మార్చి తెలంగాణ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం మనకు గర్వకారణమని మంత్రి అన్నారు. 21 దేశాలు రామప్పకు యునెస్కో గుర్తింపుకు మద్దతు ఇచ్చాయన్నారు. దీని వెనుక ముఖ్యమంత్రి కృషి ఉందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు రామప్పులో పర్యటించి, దీనిని ఇంకనూ ఎలా అభివృద్ధి చేయాలనే దానిపైన పకడ్బందీ ప్రణాళికలు చేస్తామన్నారు. వేయి స్థంబాల గుడి, వరంగల్ కోట తదితర ఎన్నో అద్భుతమైన కట్టడాలు ఇక్కడ ఉన్నాయని మంత్రి అన్నారు. ప్రాధాన్యతలో హైదరాబాదు తర్వాత ఉమ్మడి వరంగల్లు జిల్లా ముందు ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమం, స్త్రీ–శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ, తెలంగాణలో సీఎం కేసిఆర్ ఆలయాల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నారని, ఆయన కృషితో యునెస్కో గుర్తింపు రావడంతో, ప్రపంచం రామప్ప వైపు చూసే గొప్ప అవకాశం వచ్చిందని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో దేనికి లభించని గుర్తింపు మనకు రావడం నిజంగా గర్వకారణం అని వారు అన్నారు. సీఎం కేసిఆర్ తెలంగాణ, ఇక్కడి కళలు, శిల్ప నైపుణ్యం పై ఆయనకున్న పట్టు ఎవరికీ లేదని అన్నారు. ఏ టెక్నాలజీ లేని ఆ సమయంలో ఇంత గొప్ప కట్టడం నిర్మించడం నిజంగా చాలా గొప్ప విషయమని అన్నారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ పేరిట పాపారావు, పాండురంగ రావు, ఎంపీలు చేసిన కృషి అన్ని తోడై నేడు దీనికి గొప్ప గుర్తింపు వచ్చిందని ఆమె అన్నారు. యునెస్కోలో కొన్ని షరతులు పెట్టినప్పుడు గొప్ప దౌత్యం చేసి మనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ, ఇందుకు ముందడుగు వేసిన సీఎం కేసిఆర్ కి పాదాభివందనం అని మంత్రి అన్నారు. ఇక్కడికి భక్తులు, పర్యాటకులు పెరుగుతున్న నేపథ్యంలో ఔట్ పోస్ట్, త్రాగునీరు, కనీస వసతులు కల్పించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా ములుగు శాసన సభ్యురాలు సీతక్క మాట్లాడుతూ, ములుగు గడ్డకు ప్రత్యేకత ఉందని, రామప్ప కి యునెస్కో గుర్తింపు రావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జలవనరుల సంఘం చైర్మన్ వీరమల్ల ప్రకాశరావు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మాజీ పార్లమెంటు సభ్యులు సీతారాం నాయక్, టూరిజం సెక్రటరీ శ్రీనివాసరాజు, జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య, జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్, జిల్లా రెవిన్యూ అధికారిణి రమాదేవి, స్థానిక సర్పంచ్ రజిత, జడ్పీటీసీ, ఎంపిటిసిలు, రామప్ప ఇ.ఓ. బిల్లా శ్రీనివాస్, తహసీల్దార్ మంజుల, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు కఠినంగా అమలు చేయనున్న యంత్రాంగం



**కరీంనగర్,నేటిధాత్రి:** : కొవిడ్ పాజిటివ్ కేసులు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో కరీంనగర్ జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. కొవిడ్ నిబంధనలు కఠినంగా అమలు చేయనున్న యంత్రాంగం బుధవారం నుండి ఏవరైనా ఫేస్ మాస్క్ లేకుండా కనిపిస్తే జరిమానా విధించనుంది. అదేవిధంగా కొవిడ్ నిబంధనలు ఉల్లంఘించి సమావేశాలు, ఫంక్షన్లు నిర్వహిస్తే అధికారులు కఠిన చర్యలు తీసుకోనున్నారు. సాధారణ తనిఖీలకు తోడు ర్యాండమ్ టెస్టులు నిర్వహించనున్నట్లు కరీంనగర్ మార్కెట్‌లో బుధవారం నుంచి ఈ డ్రైవ్ ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు.హుజూరాబాద్ ఉప ఎన్నిక నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘించి రాజకీయ పార్టీలు, నాయకులు ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తే అధికారులు కఠిన చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, సీపీ వి. సత్యనారాయణ తెలిపారు. ప్రాణాంతక వైరస్ నుంచి రక్షించుకునేందుకు ప్రజలు ఫేస్ మాస్కులు ధరించడం, తరచుగా చేతులను శానిటైజ్ చేసుకోవడం, భౌతికదూరం వంటి చర్యలను పాటించాల్సిందిగా కలెక్టర్ కోరారు. ఇప్పటికే 85 శాతం మంది ప్రజలు తమ మొదటి డోస్ పొందినప్పటికీ వైరస్ వ్యాప్తి నివారణకు కొవిడ్ నిబంధనలు పాటించాల్సిందిగా తెలిపారు. ఫేస్ మాస్కులు, భౌతికదూరం పాటించనివారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ హెచ్చరించారు.గడిచిన పది రోజుల్లో కరోనా పరీక్షలను రెట్టింపు చేసినట్లు చెప్పారు. అంతకుక్రితం 5 వేలుగా ఉన్న కరోనా టెస్టుల సంఖ్యను 8 వేలకు పెంచినట్లు వెల్లడించారు. పాజిటివిటి రేటు తక్కువగా ఉన్నప్పటికీ వైరస్ వ్యాప్తి నివారణకు ముందస్తు జాగ్రత్త చర్యలు అవసరమన్నారు. జులై 1 నుండి ఆగస్టు 1 వరకు 2.14 లక్షల టెస్టులు నిర్వహించగా వీరిలో కేవలం 1.7 శాతం మందికి మాత్రమే వైరస్ పాజిటివ్‌గా తేలిందన్నారు. కేసులు ఎక్కువగా నమోదైన గంగాధర, కొత్తపల్లి, హుజూరాబాద్, సైదాపూర్, చిగురుమామిడి వంటి ప్రాంతాల్లో ఐసోలేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లాల్లో ఇంతవరకు 8.35 కరోనా టెస్టులు నిర్వహించగా వీటిలో 60 వేలు పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యాయి. వీరిలో 97 శాతం మంది కోలుకున్నారు.కాగా ప్రస్తుతం 2,400 యాక్టివ్ కేసులు ఉన్నట్లు తెలిపారు.

### సీపీ సత్యనారాయణ మాట్లాడుతూ..

కొవిడ్ నిబంధనల పాటింపుకు 50 ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తీరు మార్చుకోని వ్యక్తులను సంబంధిత సెక్షన్ల కింద బుక్ చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. 10 రోజుల పరిస్థితులను తిరిగి సమీక్షించనున్నట్లు వెల్లడించారు. మొబైల్ టెస్టింగ్ వెహికల్స్ ద్వారా ర్యాండమ్ చెకింగ్స్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. హుజూరాబాద్‌లో రాజకీయ పార్టీలు ర్యాలీల సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు.

# విభజన చట్టంలో వెంటనే సవరణలు చేయాలి



**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రాలలో అసెంబ్లీ సీట్లను పెంచే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.కేంద్రానికి మనసుంటే అసెంబ్లీ సీట్ల పెంపునకు మార్గం ఉంటుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాలలో అసెంబ్లీ సీట్లను పెంచేందుకు విభజన చట్టంలో వెంటనే సవరణలు చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.విభజన చట్టంలోని సెక్షన్ 26 లో %ాబఎయవష్% (సబ్జెక్టు) అనే పదం తొలగించి.. %చీశీ ష్‌ఠ్ష్‌ర్ఘుఅఎఱఅస్త్ర% ( ఏదీ ఏమీ అయినప్పటికీ కూడా ) అనే పదాన్ని చేర్చి చట్ట సవరణ చేసి అసెంబ్లీ సీట్లను పెంచే అవకాశం ఉందని వినోద్ కుమార్ పేర్కొన్నారు. చిన్న సవరణతో సరిపోయే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం ఎందుకు మొండిగా వ్యవహరిస్తుందో అర్థం కావడం లేదని ఆయన అన్నారు.రాష్ట్రాల విభజన చట్టంలో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పలుమార్లు సవరణలు చేసిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం గట్టిగా వ్యతిరేకించినప్పటికీ విభజన చట్టంలో సవరనలు చేసి ఖమ్మం జిల్లాలోని 7 మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపారని వినోద్ కుమార్ అన్నారు. శాసన మండలి సీట్లను కూడా పెంచారని తెలిపారు.అప్పుడు చట్ట సవరణకు మనస్సు వచ్చిన కేంద్ర ప్రభుత్వానికి రెండు తెలుగు రాష్ట్రాలు కోరుతున్నా.. అసెంబ్లీ సీట్లను ఎందుకు పెంచరని వినోద్ కుమార్ ప్రశ్నించారు.కాంగ్రెస్ ఎంపీ రేవంత్ రెడ్డి మంగళవారం పార్లమెంట్‌లో తెలుగు రాష్ట్రాలలో అసెంబ్లీ సీట్ల పెంపుపై అడిగిన ప్రశ్నకు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి జవాబిస్తూ 2026 వరకు అసెంబ్లీ సీట్ల పెంపు సాధ్యం కాదని చెప్పడం చూస్తుంటే పాత చింతకాయ సమాధానంగా ఉందని వినోద్ కుమార్ విమర్శించారు.తెలుగు రాష్ట్రాలలో అసెంబ్లీ సీట్ల పెంపు కోసం తాను పార్లమెంట్‌లో ప్రైవేటు బిల్లు పెట్టానని, ఎంపీ కేశవరావుతో కలిసి తాను అప్పటి కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడుతో ప్రత్యేకంగా సమావేశమై చర్చించామన్నారు. అప్పుడు న్యాయ శాఖ ఉన్నతాధికారులు అసెంబ్లీ సీట్ల పెంపు సాధ్యమేనని చెప్పారని వినోద్ కుమార్ గుర్తు చేశారు.భేషజాలకు వెళ్లకుండా, పెద్ద మనస్సు చేసుకుని తెలుగు రాష్ట్రాలలో అసెంబ్లీ సీట్ల సంఖ్యను తక్షణమే పెంచాలని వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దళిత సమాజానికి తీరని లోటు



**ఆదిలాబాద్,నేటిధాత్రి:** దివంగత డీసీసీబీ చైర్మన్ కాంబ్లే నాందేవ్ మృతి టీఆర్ఎస్‌కు, దళిత సమాజానికి తీరని లోటు అని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఏడీసీసీ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. కాంబ్లే నాందేవ్ చిత్రపటానికి మంత్రి,పలువురు ప్రజాప్రతినిధులు పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంబ్లే నాందేవ్ తో తమకున్న అనుబంధాన్ని మంత్రి గుర్తు చేసుకు న్నారు. ఏజెన్సీ ఏరియాలో దళితుల సంక్షేమం కోసం కృషి చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారని ఆయన సేవలను కొనియాడారు.కాంబ్లే కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు.

# భారత షట్లర్ పీవీ సింధుకు ఘనంగా సన్మానం





**ఢిల్లీ ,నేటిధాత్రి:** టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత షట్లర్ పీవీ సింధును కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌తో పాటు పలువురు కేంద్రమంత్రులు ఘనంగా సన్మానించారు. కేంద్ర పర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి, ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, యువజన వ్యవహారాల మంత్రి నిసిత్ పరమాణిక్, తదితరులు పీవీ సింధుని సన్మానించారు. టోక్యో ఒలింపిక్స్ గేమ్స్‌లో మహిళల బ్యాట్మింటన్ సింగిల్స్ లో కాంస్య పతకం సాధించిన సింధు ఒలింపిక్స్ గేమ్స్‌లో రెండు వ్యక్తిగత పతకాలు సాధించిన మొదటి భారతీయ మహిళగా నిలిచిన సంగతి తెలిసిందే. టోక్యో నుంచి న్యూఢిల్లీకి తిరిగి వచ్చిన సింధు, ఆమె కోచ్ పార్క్ టే–సాంగ్‌ను కేంద్ర మంత్రులు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. పీవీ సింధు భారతదేశపు గొప్ప ఒలింపియన్లలో ఒకన్నారు. భారత ఐకాన్ అని కొనియాడారు. దేశం కోసం ఆడాలనే ప్రతీ భారతీయుడికి సింధూ ఒక ప్రేరణగా నిలిచారని పేర్కొన్నారు. వరుస ఒలింపిక్స్ గేమ్స్‌లో రెండు పతకాలు సాధించి అథ్లెట్స్‌కు స్ఫూర్తిగా నిలిచారన్నారు. సన్మాన కార్యక్రమంలో సింధూ తల్లిదండ్రులు పి.విజయ, పీవీ రమణ పాల్గొన్నారు.

# నాయీబ్రాహ్మణుల సెలూన్లకు ఉచిత విద్యుత్



**సిద్దిపేట,నేటిధాత్రి:** రజకుల లాండ్రీ షాపులు, దోబీ ఘాట్‌లు, నాయీబ్రాహ్మణుల సెలూన్లకు ఉచిత విద్యుత్‌ను అందించే స్కీం వరం లాంటిదని మంత్రి హరీశ్ రావు తెలిపారు. మంగళవాం ఐడిఓసి మీటింగ్ హాల్‌లో నాయీ బ్రాహ్మణులు, రజకులకు ఉచిత విద్యుత్ పథకంపై జిల్లా కలెక్టర్, బీసీ సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమీక్షించారు. సెలూన్లకు ఉచిత విద్యుత్ కోసం నాయీ బ్రాహ్మణులు 547 దరఖాస్తులు, దోబీ ఘాట్, లాండ్రీలకు ఉచిత విద్యుత్ కోసం రజకులు 280 దరఖాస్తులు ఇప్పటి వరకు సమర్పించారరి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సరోజ మంత్రి దృష్టి కి తీసుకువచ్చారు. ఇంకా దరఖాస్తుల సమర్పణకు తుది గడువును ప్రభుత్వం నిర్ధారించలేదని ఆమె తెలిపారు. జిల్లాలోని రజక, నాయీబ్రాహ్మణ కమ్యూనిటీలలోని అర్హులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చైతన్యం చేస్తున్నామని ఆమె మంత్రికి తెలిపారు.వచ్చిన దరఖాస్తు దారుల వివరాలు పేర్కొంటూ జిల్లా కలెక్టర్ ద్వారా ఎలక్ట్రిసిటీ ఎస్ఈకి లేఖ రాయాలని మంత్రి ఆదేశించారు.నాయీ బ్రాహ్మణులు, రజకులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అయ్యే మొత్తం ఖర్చును ప్రభుత్వమే చెల్లించ నున్నందున వారికి కరెంట్ కట్ చేయవద్దని లేఖలో స్పష్టం చేయాలన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..నాయీ బ్రాహ్మణులు, రజకులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వారి సౌకర్యార్థం మున్సిపల్ లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్ నిబంధన ను మినహాయించి%శీ%దన్నారు. షాప్ తో పాటు ఇంటి వద్ద పని చేసే రజ కులు, నాయీబ్రాహ్మణుల కు కూడ ఈ స్కీం వర్తింప చేసిందని మంత్రి పేర్కొన్నారు.రజకుల లాండ్రీ షాపులు, నాయీబ్రాహ్మణుల సెలూన్లకు ఉచిత విద్యుత్తును అందించే స్కీమ్ కింద లబ్ధిదారుల సంఖ్యను పెంచడానికి స్థానిక ప్రజాప్రతినిధులు సహకారంతో జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని మంత్రి సూచించారు.ప్రభుత్వం తీసుకున్న ఈ ఉచిత విద్యుత్ నిర్ణయం ద్వారా వృత్తి దారులకు శారీరక శ్రమ తగ్గి, ఆర్థిక వెసులు బాటు కూడా కలగనుందన్నారు.ఇప్పటికి దరఖాస్తు చేసుకొని లబ్ధిదారులు తమ వివరాలను మీసేవా కేంద్రాల్లో వెంటనే నమోదు చేసుకోవాలనీ మంత్రి పిలుపు నిచ్చారు.

# పాడి పరిశ్రమపై రైతులు దృష్టిసారించాలి



**నల్లగొండ,నేటిధాత్రి:** వ్యవసాయ రంగంతో పాటు అనుబంధ రంగమైన పాడి పరిశ్రమ పై రైతులు దృష్టి సారించాలని విద్యుత్ శాఖ మంత్రి జి. జగ దీశ్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా గోపాల మిత్రుల పునశ్చరణ తరగతుల సమీక్షా సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆరోగ్యంగా జీవించడానికి అమ్మ పాల తర్వాత ఆహారంతో పాటు బర్రె, ఆవు పాలు మనిషికి ఎంతో ఉపయోగమన్నారు.గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా వ్యవసాయంతో పాటు పశు సంపద వృద్ధి చెందలేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం, పాడి, పశు సంపద అభివృద్ధికి చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. వ్యవసాయంలో తెలంగాణ దేశంలో అగ్రగామిగా ఉందన్నారు. అయితే కూరగాయలు, మాంసం ఉత్పత్తులు పక్క రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు.పాలు, మాంసం ఉత్పత్తులు, కూరగాయలు సాగు పై మన అవసరాల కనుగుణంగా దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పునరుత్పత్తి యోగ్యమైన పాడి పశువుల సంఖ్య 5,39,406 ఉండగా కృత్రిమ గర్భ ధారణ 3,54,127 నిర్వహించినట్లు తెలిపారు. పాడి, పశు సంపద పెంపొందించాలని, గోపాల మిత్రులు క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కలిగించటంలో ముఖ్య పాత్ర పోషిస్తారన్నారు.పశు గణాభి వృద్ధి సంస్థ చైర్మన్ కోరిన విధంగా గోపాల మిత్రలకు పి.ఆర్.సి వర్తింపు అంశం పై పరిశీలిస్తానని మంత్రి తెలపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, డి.సి.సి.బి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, పశుగణాభి వృద్ధి సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ మోతె పిచ్చి రెడ్డి, సి.ఈ. ఓ.మంజు వాణి, పశు సంవర్ధక శాఖ జె.డి.సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి

నేటిధాత్రి

# జిల్లాల అనుబంధం

బుధవారం 04-08-2021

# నెల రోజుల్లో పెట్రోల్ బంకు నిర్మాణాన్ని పూర్తి చేయాలి

**: బల్దియా మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**వరంగల్ ,నేటిధాత్రి:** నెల రోజుల్లో పెట్రోల్ బంకు నిర్మాణాన్ని పూర్తి చేయాలని బల్దియా మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో కొనసాగుతున్న హెచ్‌పిసిఎల్ పెట్రోల్ బంకు నిర్మాణం పనులను మేయర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ ట్యాంక్ ల అమరిక పూర్తి అయినందున, ఐలాండ్ ఏర్పాటుపై దృష్టి సారించాలని,అండర్ గ్రౌండ్ స్లాబ్ పనులు,లెవలింగ్,సేల్స్ బిల్డింగ్ పనులన్ని ఒక కొలిక్కి వచ్చినందున మిగిలిన పనులను వేగవంతం చేయాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో బల్దియా ఎస్.ఈ. సత్య నారాయణ,డి.ఎఫ్.ఓ కిషోర్,ఈ.ఈ. శ్రీనివాస్,డి.ఈ. సంజయ్ కుమార్,ఏ.ఈ రంజిత్,హెచ్‌పిసిఎల్,సైట్ ఇంజనీర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు...



పెట్రోల్ పంపు నిర్మాణ పనుల పురోగతి పరిశీలన

# దళితుల కోసం ఆలోచన చేసింది సీఎం కేసీఆర్

- దేశానికే దిశానిర్దేశం దళిత బంధు
- ఆగస్టు 16 పండగ రోజు
- లక్ష మందితో దళితబంధు బహిరంగ సబ
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ లాంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎందుకు లేవు
- దళిత బంధు కోసం కేంద్రంనుండి నలభై లక్షలు ఇప్పించాలి
- బీజేపీ నేతలు చెప్పేవన్నీ అసత్యాలే
- టీఆర్ఎసే తెలంగాణకు శ్రీరామరక్ష అని ప్రజలు బావిస్తున్నారు
- హుజురాబాద్లో మంత్రి గంగుల కమలాకర్

**డెస్క్,నేటిధాత్రి:** దేశంలో ఉన్న ఏ రాష్ట్రంలో కూడా తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు లేవని, 24గంటల నాణ్యమైన ఉచిత కరెంటు అందిస్తూ, రైతుబంధు, రైతు బీమా లాంటి అధ్బుత పథకాలు అందిస్తున్న రాష్ట్రంలో భాగస్వామ్యమైనందుకు గర్వపడుతున్నామన్నారు రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్. ఈరోజు హుజురాబాద్లో సహచర మంత్రి కొప్పుల ఈశ్వర్తో కలిసి ఈనెల 16న సీఎం కేసీఆర్ నిర్వహించే ప్రతిష్టాత్మక దళితబంధు పథకం బహిరంగ సభావేదిక పాలపల్లిలో స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితుల ఓట్లతో ప్రధానులు, ముఖ్యమంత్రులు ఎందరో అయ్యారని కానీ దళితుల పట్ల ఏ ఒక్కరూ చిత్తశుద్ధిని కనబర్చలేదన్నారు, కేవలం ఓటు బాంకుగా చూడటం ద్వారా వారు మరింత నిరుపేదలయ్యారు. సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో దళిత బందు లాంటి మంచి పథకాన్ని తీసుకొచ్చినందుకు ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ భారత దేశంలో అంతర్భాగం కాదా, తెలంగాణ కడుతున్న పన్నుల్లోంచి, జీఎస్టీలోంచి మాకెందుకు నిదులివ్వరని బీజేపీ నేతల్ని ప్రశ్నించారు మంత్రి గంగుల. తెలంగాణ అందిస్తున్న పదిలక్షలకు అధనంగా మరో నలబై లక్షలు కేంద్రం నుండి తీసుకురావాలిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు బండి సంజయ్లను డిమాండ్ చేసారు.

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కనీసం నీరు, కరెంటు సైతం ఇవ్వకుండా ఏడు సంవత్సరాల అధికారంలో దళితులకు బీజేపీ ఏం చేసిందని ప్రశ్నించారు గంగుల. కాబట్టి బీజేపీ దళితు ల వ్యతిరేక పార్టీ అని స్పష్టమవుతుందని, ప్రతీ పథకంలో కేంద్రం వాటా ఉందని ప్రగల్బాలు పలికే బీజేపీ నేతలు దళిత బందుకు పీఎం వద్దనుండి నిధుల్ని తేవాల న్నారు. ఈనెల 16న సీఎం సబకు దాదాపు లక్ష మందికి పైగా పరిమిత సంఖ్యలో నిర్వహిస్తున్నా మన్నారు. 16వ తారీఖు కోసం రాష్ట్రం మెత్తం ఆసక్తిగా ఎదురుచూస్తుందన్నారు, దళితుల చరిత్రను తిరగరాసి వారి జీవితాల్లో సమూల మార్పులకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే హుజురాబాద్లో బీజేపీకి ఓటమి భయం పట్టుకుందని, అందుకే వాచీలు, కుట్టుమిషన్లు



పంచుతూ ప్రజల్ని ప్రలోబపెడుతున్నారని, కొత్త సానుభూతి డ్రామాలకు తెరలేపారని, విజ్ఞులైన ప్రజలు వీటిని తిరస్కరిస్తారన్నారు మంత్రి గంగుల. సీఎం కేసీఆర్ సంక్షేమ, అభివృద్ధి పథకాలే టీఆర్ఎస్ని గెలిపిస్తాయన్నారు. తెలంగాణకు శ్రీరామరక్ష టీఆర్ఎస్ అన్న విషయం ప్రజలకు తెలుసన్నారు మంత్రి గంగుల. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, సీపీ సత్యనారాయణ, కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిలో ఉపాధి హామీ ఉద్యోగులు

**హన్మకొండ,నేటిధాత్రి:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉందని రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఉపాధి హామీ పథకం ఉద్యోగులందరికి 30 శాతం జీతాలు పెంచినందుకు ఉపాధి హామీ ఉద్యోగులు రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ ,మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును హన్మకొండ లోని రోడ్లు, భవనాల శాఖ అతిధి గృహంలో మంగళవారం నాడు కలిసి కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఉపాధి హామీ ఉద్యోగులు పాటుపడటం అభినందనీయమైన విషయమని ఆయన అన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ ఉద్యోగుల జీతం 30 శాతం పెంచడం జరిగిందని తెలిపారు. ఉపాధిహామీ ఉద్యోగులు ఉపాధిహామీ పథకం అమలుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని అయన తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరింతగా ఉద్యోగులు కృషి చేయాలని అయన కోరారు. ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పరిష్కారిస్తామని అయన తెలిపారు. ఉపాధిహామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు.మోహన్ రావు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ అసోసియేషన్ అధ్యక్షులు .లింగయ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి విజయకుమార్,టెక్నీకల్ అసిస్టెంట్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి,అటెండర్ అసోసియేషన్ అధ్యక్షులు .అనంతం, పలువురు ఉపాధి హామీ ఉద్యోగులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును సన్మానించారు.



# పగాఢ సానుభూతి తెలియజేసిన పెరుమండ్ల రామకృష్ణ

**వరంగల్ జిల్లా,నేటిధాత్రి:** వరంగల్ వెస్ట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడిపాక గణేష్ మరియు కాంగ్రెస్ 5వ డివిజన్ అధ్యక్షులు స్రవంతి తండ్రి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వరంగల్ అర్బన్ జిల్లా ఎస్సి డిపార్ట్మెంట్ అధ్యక్షులు డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ టిపిసిసి కార్యదర్శి అశోక్ రెడ్డి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్ సి డిపార్ట్మెంట్ సెక్రటరీ కొమ్ముల హరిష్ తదితరులు పాల్గొన్నారు.

# బిర్యానీలో బొద్దింక

**హెూటల్‌ను సీజ్ చేసిన మున్సిపల్ కమిషనర్**

నిర్మల్ ,నేటిధాత్రి: అత్రుతగా చికెన్ బిర్యానీ తినేందుకు వెళ్లిన మున్సిపల్ కమిషనర్‌కు ఊహించని పరిణామం ఎదురైంది. చికెన్ ముక్కతోపాటు బొద్దింక రావడంతో ఆయన షాక్‌కు గురయ్యారు. వెంటనే సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ హెూటల్‌ను సీజ్ చేశారు.



నిర్మల్ జిల్లా కేంద్రం శాంతినగర్‌లోని శ్రీలక్ష్మి గ్రాండ్ హెూటల్‌లో ఈ సాయంత్రం మున్సిపల్ కమిషనర్ బిర్యానీ తినేందుకు వెళ్లారు. బిర్యానీ తింటుండగా చికెన్ ముక్కతోపాటు బొద్దింక వచ్చింది. దీంతో మున్సిపల్ కమిషన్ హెూటల్ పరిసరాలను పూర్తిగా పరిశీలించారు. ఫ్రిడ్జ్‌లో బూజు పట్టిన స్థితిలో చికెన్ ఉండటాన్ని గుర్తించారు. కిచెన్‌లో అపరిశుభ్ర వాతావరణం నడుమ వంట చేస్తుండటంపై నిర్వాహకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బందిని మందిలించి హెూటల్‌ను సీజ్ చేశారు.

# తక్షణం బేషరతుగా విడుదల చేయాలి : ఎంసిపిఐ(యూ)



**డెస్క్,నేటిధాత్రి:** పేదల ఇండ్ల స్థలాలకై ఆందోళన చేస్తున్న ఎంసిపిఐ(యు) రాష్ట్ర- జిల్లా నాయకులను తెల్లవారుజామున నాలుగు గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఎంసిపిఐ(యు) వరంగల్ అర్బన్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. అక్రమ అరెస్టు చేసిన కామ్రేడ్స్ పెద్దారపు రమేష్, కన్నం వెంకన్న, కుసుంబ బాపురావు , ఎం డి రాజా సాహెబ్, ఎం. నాగరాజు లను తక్షణం బేషరతుగా విడుదల చేయాలని ఎంసిపిఐ(యూ) వరంగల్ అర్బన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేస్తున్నాము. పేదలకు ఇండ్ల స్థలాలు ,గృహాలు నిర్మించి కేటాయిస్తామని ,మూడు ఎకరాలు సాగు భూమి మంజూరు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ ఇచ్చిన హామీని అమలు జరపాలని ఆందోళన చేస్తున్నా పేదల పక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం, కష్టజీవుల వ్యతిరేక చర్య. ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు జరిపి పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము

# అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని వరికోల్ పల్లె గ్రామంలోని రైతులు మంగళవారం రోజున అడిషనల్ కలెక్టర్ నీ కలిసిన నైన్ పాక దళితులు చిట్యాల మండలం నైన్ పాక గ్రామం దళితులు వరికోల్ పల్లె పల్లి గ్రామం లోని సీలింగ్ పట్టా భూములు నిరుపేదలైన మా దళితులకు ఇవ్వాలని భూపాల్ పల్లి అడిషనల్ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ని మంగళవారం నైన్ పాక దళితులు కలిసి వినతిపత్రం అందజేశారు వరికోల్ పల్లి గ్రామంలో వలస వచ్చి సీలింగ్ పట్టా భూములను 5 నుండి 20 ఎకరాల వరకు తాగు చేస్తూ కబ్జా చేశారని వినతి పత్రంలో పేర్కొన్నారు వరికోల్ పల్లి సీలింగ్ పట్టా భూములను స్వాధీనం చేసుకుని నిరుపేదలైన దళితులకు భూమి పంపిణీ చేయాలని దళితులు కోరినారు ఈ కార్యక్రమంలో రవి గోవిందు కుమార్ పెండల సంజీవ్ కాశి పాక ప్రభాకర్ చంద్రమౌళి పాల్గొన్నారు

# జీవన భ్రవిష్యత్తుకు భద్రత కల్పించే లక్ష్యంతో సీఎం

**డెస్క్,నేటిధాత్రి:** రాష్ట్రంలో అనాథల జీవన ప్రమాణాలు మెరుగుపరచి, వారి జీవితాలలో వెలుగు నింపి, వారి భవిష్యత్తుకు భద్రత కల్పించే గొప్ప లక్ష్యంతో సీఎం కేసిఆర్ రాష్ట్ర గిరిజన, స్త్రీ – శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అధ్యక్షతన నియమించిన కేబినెట్ సబ్ కమిటీ నేపథ్యంలో నేడు వరంగల్ జిల్లా మంత్రులు ఎర్రబెల్లి దయాకరరావు,సత్యవతి రాథోడ్ , రాష్ట్ర జల వనరుల శాఖ చేర్మెన్ వి.ప్రకాష్ ,జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు , మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కలిసి సుబెదారి లోని బాల సదన్ ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించి, పిల్లల బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు.బాల సదన్ ఉన్న 52 మంది పిల్లల తో కలిసి మంత్రులు, కలెక్టర్, మేయర్ అల్పాహారం చేసి వారితో ముచ్చటించారు. ఇక్కడ ఆహారం ఎలా పెడుతున్నారు, ఇంకా ఏమి కావాలి అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం అధికారులతో మాట్లాడి వసతులు,



ఏర్పాట్లు గురించి సమీక్షించారు. సీఎం కేసిఆర్ గారి ఆలోచన మేరకు ఇంకా ఎలాంటి చర్యలు చేపడితే అనాథ పిల్లల జీవితాలు బాగు పడుతాయి అని అడిగారు. దీనికి సంబంధించి వెంటనే నివేదిక ఇవ్వాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వమే ఈ రాష్ట్రంలోని అనాథలకు తల్లిదండ్రిగా వారి సంపూర్ణ సంరక్షణ బాధ్యతలు తీసుకొనీ, వారి భవిష్యత్తు కు భద్రత కల్పించాలని, ఆడపిల్లలకు పెళ్లి కూడా చేయాలని ఇటీవలి కేబినెట్ సమావేశంలో సీఎం కేసిఆర్ నిర్ణయించినట్లు మంత్రులు వివరించారు.మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత మంత్రుల వెంట ఉన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు మాట్లాడుతూ సీఎం కేసిఆర్ గారి దృష్టికి అనాథ పిల్లల గురించి కొన్ని సంఘటనలు వచ్చాయన్నారు.వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలి, వారి పెళ్ళిళ్ళు చేయాలనీ సీఎం కేసిఆర్ ఆలోచని తెలిపారు.రోడ్ల మీద ఏ పిల్లలు పనులు చేయకుండా వారిని ఆశ్రమాల్లో పెట్టీ సంరక్షణ చేయాలి అన్నారు.బాల సదన్ లో నేడు పిల్లలతో, అధికారులతో మాట్లాడి, వారి అవసరాలు తెలుసుకున్నాన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కూడా అందరి సలహాలు తీసుకుని ఈ కమిటీ నివేదిక ఇస్తుందని ఆయన అన్నారు.ఈ



సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ మొన్న కేబినెట్ సమావేశంలో కరోనా వల్ల అనాథలు అయిన పిల్లలని ఆదుకోవాలని సీఎం కేసిఆర్ చెప్పారు.రాష్ట్రంలో ఉండే అనాథలకు ఏం చేస్తే ఇంకా వారి జీవన ప్రమాణాలు మెరుగు చేయగలమో చెప్పాలన్నారు.దేశంలోనే ఆదర్శ సీఎంగా ఉన్న కెసిఆర్ గొప్ప మనసుతో వీరి సమస్యల్ని పరిష్కరించాలని ఆలోచించారు. 12 మంది మంత్రులతో కలిపి కమిటీ వేశారు....నేడు వరంగల్ జిల్లా మంత్రులుగా ఇక్కడ బాల సదన్ ను విజిట్ చేశాం...ఈ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అనాథలకు మంచి పాలసీ రాబోతుంది...అనాథ పిల్లల తరపున సీఎం కేసిఆర్‌కి పాదాభివందనం. ..అనాథల జీవితంలో వెలుగు తెచ్చే కార్యక్రమాన్ని సీఎం కేసిఆర్ శ్రీకారం చుట్టారు. దేశంలో ఇది ఒక ఆదర్శంగా ఉండబోతోందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం బాలికా సదనం లో ఆశ్రయం పొందుచున్న పిల్లలకు విద్యా వైద్య సౌకర్యాలు కల్పిస్తూ మానసిక వికాసం, సృజనాత్మకతను పెంపొందించుకొనుటకు వారిని వినోదం, విజ్ఞాన, విహార యాత్రలు, వీకెండ్ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## అనంతరం మంత్రులు మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో 59వ డివిజన్ కార్పొరేటర్ వసంత మహేందర్ రెడ్డి, ఆర్డీవో వాసుచంద్ర, హన్మకొండ ఏసిపి జితేందర్ రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ అన్నమనేనీ అనిల్ చందర్ రావు,సభ్యులు కే దామోదర్, పి సుధాకర్, ఆర్ జే డీర్ఘాన్సీ లక్ష్మీబాయి,అర్బన్, రూరల్ జిల్లాల సంక్షేమ అధికారులు ఎం సబిత, ఎం శారద, తహశీల్దార్ గనిపాక రాజు, బాలికా సదనం సూపరింటండెంట్ కే వెరోనిక, డీసీపీవోలు పి సంతోష్ కుమార్, జీ మహేందర్ రెడ్డి, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఏ సతీష్ కుమార్, మరియు మెరుగు శ్రీనివాసులు,జీ సునీత, ఏ మాధవి, ఎం సుజాత, పి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపఎన్నికలో బీజేపికి ప్రజల చేతుల్లో గుణపాఠం తప్పదు

**కమలాపూర్ (వరంగల్ అర్బన్),నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రంలో ఇకమీదట బీజేపీ ఆటలు సాగవని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.కమలాపూర్ మండలం గూడూరు, కమలాపూర్,ఉప్పల్, శనిగరం గ్రామాలలో మంగళవారం పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా గౌడ,ఒడ్డెర,కుమ్మరి, వడ్రంగి,ఎరుకల, గొల్లకురుమ,మైనార్టీ, వెలమ,విశ్వబ్రాహ్మణ తదితర కులసంఘాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయా కులసంఘాలు తెరాసాకే మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.బీజేపీ పార్టీ నాయకులు తెరాస ప్రభుత్వంపై చెప్పే అబద్ధాలు, అసత్యప్రచారాలు ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో వారికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి పోతే బండి, కారు పోతే కారు ఇస్తానని మాయమాటలతో ప్రజలను మోసంచేశారని, అలాగే మళ్ళీ మాయమాటలు చెప్పి హుజూ రాబాద్ ఉపఎన్నికలో గెలువడానికి ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. దళితుల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ దళిత బంధును ప్రవేశపెడితే ఆపేందుకు బీజేపీ కుట్ర పన్నుతున్నదని, కోర్టులో కేసులు వేస్తున్నదని ఆక్షేపించారు. ఎంతమంది అడ్డుకున్న దళితబంధు పథకం అమలు ఆగదన్నారు. దళిత బంధు పథకం అమలు చేస్తామనగానే ప్రతిపక్ష పార్టీలకు వణుకు పుట్టిందన్నారు.మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని సీఎం కేసీఆర్ ఎన్నోసార్లు రుజువుచేశారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా



ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..

తెరాస ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలుచేసిన ఘనత కేసీఆర్ దన్నారు.రాజకీయాల కు అతీతంగా పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఘనత కేసీఆర్‌ది.ఎవరెన్ని కుట్రలు చేసిన హుజురాబాద్ గడ్డమీద గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసిలు,తెరాస నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెరాసలోకి చేరికలు

మండలం లోని మాదన్నపేట గ్రామ మున్నూరు కాపు సంఘం నాయకులు మరియు గూనిపర్తి గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో 50మందికిపైగా తెరాసలో చేరారు.పార్టీలో చేరినవారిలో మాదన్నపేట గ్రామంనకు చెందిన గుండెపు రవిచందర్, మొండయ్య,మహేష్,హరీష్,సమ్మయ్య,సురేష్,రాజేందర్, సాయి,లింగయ్యలతో పాటు 30 మంది, గూనిపర్తి గ్రామస్తులు బుర్ర తిరుపతి, వినోద్,శివ,దిడ్డి కుమారస్వామి,తిరుపతి, పసరగొండ శ్యాంసుందర్, పుణ్ణంచందర్,గుర్రం సోమేశ్వర్, గోపాల్,ముదిగొండ రాజయ్య లతో పాటు మరో ఇరవై మంది తెరాస లో చేరారు.

# బీసీ బంధును వెంటనే ప్రకటించాలి

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిజిగిరి నవీన్ కుమార్ డిమాండ్..**



కరీంనగర్ ,నేటిధాత్రి: తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దళితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బందును ప్రకటించడం చాలా సంతోషకరమని అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ అట్టడుగు కులాలకు కూడా బీసీ బంధును ప్రకటించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిజిగిరి నవీన్ కుమార్ కోరారు. కరీంనగర్ నగరంలోని పాత్రికేయ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజిగిరి నవీన్ కుమార్ మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి దళిత బంధు పథకం ద్వారా కుటుంబానికి 10 లక్షలు ఇస్తామని ప్రకటించడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అలాగే బీసీ కులాల అభివృద్ధికి కూడా ప్రతి బిసి కులానికి కుటుంబానికి రూపాయలు 10 లక్షలు ఇవ్వాలని 74 ఏళ్ల రాష్ట్రంలో 60 లక్షలు బీసీ కుటుంబాలు ఇలాంటి అభివృద్ధి జరగలేదని బీసీ బంధు స్కీం తీసుకువచ్చి వెంటనే అమలు చేసి రాష్ట్రంలో ఉన్న బీసీ కులాల అభివృద్ధి తోడ్పడాలని ఈ విషయంపై త్వరలో అన్ని కులాల బీసీ సంఘం నాయకులతో సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు.

# నిరుద్యోగ బందు పథకం ప్రారంభించాలి

- రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న నిరుద్యోగి మహ్మద్ షబ్బీర్
- కుటుంబాన్ని గ్రామం వెళ్ళి పరమార్శించిన కెయూ జాక్ నిరుద్యోగ జాక్ నేతలు

**డెస్క్,నేటిధాత్రి:** నిరుద్యోగ బందు పథకం హుజూరాబాద్ నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంబించాలి ఇప్పటి వరుకు ఆత్మహత్య లు చేసుకున్న నిరుద్యోగుల కుటుంబాలకి 30 లక్షల ఆర్థిక సాయాన్ని నిరుద్యోగ బందు పథకం ద్వారా అందించాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి నిరుద్యోగికి నిరుద్యోగ బందు పథకం ద్వారా 5లక్షల రూపాయలు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించాలని డిమాండ్ చేసిన కె.యూ జాక్ నిరుద్యోగ జాక్ నేతలుఇకనైనా జాప్యం చేయకుండా లక్షా 91వేల ఉద్యోగాలకి ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదలచేసి నిరుద్యోగుల ఆత్మహత్య లు ఆపాలని లేకుంటే ముఖ్యమంత్రి కెసిఆర్ కి నిరుద్యోగుల ఉసురు తగలటం కాయం అని లికె.యూ జెఏసి ఛైర్మన్ ఇట్టబోయిన తిరుపతి యాదవ్ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మనవతరాయ్ కెయూ జెఏసి అధ్యక్షులు వినోద్ లోక్ నాయక్..కెయూ జెఏసి కన్వీనర్ కాడపక రాజేందర్ టి.ఎస్ జాక్ స్టేట్ కో ఆర్డినటర్ మేడ రంజిత్ కుమార్ కేయు జెఏసి సలహాదారులు గజ్జల మల్లేశ్ జాక్ సీనియర్ నేతలు గుజ్జుల శ్రీనివాసరెడ్డి నల్లా ప్రవీణ్, బొట్ల మనోర్ నిరుద్యోగ జెఏసి అధికార ప్రతినిధి బంద మధు,రామిరెడ్డి లు ముఖ్యమంత్రి కెసిఆర్ కి శాపనార్థాలు పెట్టారు. ఆత్మహత్య చేసుకున్న నిరుపేద షబ్బీర్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహాయం గా 30లక్షలు, మూడెకరాల పొలం,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# దళిత ట్రైనీ ఎస్ఐపై అత్యాచారం



- మరిపెడ ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డిని విధుల్లో నుండి తీసివేయాలి
- అతనిపై ఎస్సి/ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- మాలమహనాడు వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగరావు

**చెన్నారావుపేట,నేటిధాత్రి:** మండల కేంద్రంలోని మాలమహనాడు ముఖ్యకార్యకర్తల అత్యవసర సమావేశం మండల అధ్యక్షుడు కడగండ్ల యాకయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ యొక్క సమావేశానికి మాలమ హనాడు వరంగల్ జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పోలీస్ స్టేషన్లో ట్రైనీ యస్ ఐ గా విధులు నిర్వర్తిస్తున్న దళిత యస్ ఐ ని అదే స్టేషన్ యస్ హెచ్ఓగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డి అను ఇతడు నిన్న రాత్రి దళిత ట్రైనీ యస్ ఐ ని విధి నిర్వహణలో భాగంగా ఫారెస్ట్ మార్గం నుండి వెల్లుచుండగా తన వాహనాన్ని అపి అందులో ఉన్న దళిత ట్రైనీ యస్ ఐ ని బలవంతంగా అత్యాచారం చేసిన అగ్రకుల మదపిచాచి శ్రీనివాస్ రెడ్డి ని తక్షణమే విధుల్లో నిండి తొలగించి అతనిపై ఎస్సి/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్ కి పంపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలను రక్షించాల్సిన పోలీసులే ఇలాంటి నీచమైన పనులకు పాల్పడడం చాలా సిగ్గు చేటు అని, దళితులకు, దళిత మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని దుయ్యబట్టారు.ఇకమీదట ఇలాంటి కార్యక్రమాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి కోతి విష్ణు, జిల్లా కార్యదర్శి కున్నామల్ల కమలాకర్, టి ఎమ్మార్ పీఎస్ డివిజన్ భాద్యులు టేకుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్స్ సందర్శించిన డిఎల్పిఓ వెంకటేశ్వర్లు



**చెన్నారావుపేట,నేటిధాత్రి:** మండలంలోని సూర్య పేట తండా ,గొల్లభమల తండా ,అమీనాబాద్,మామిడ్ల పల్లె .గ్రామాల్లో పల్లె పకృతి వనాలు డంపింగ్ యార్డ్స్ స్మశాన వాటికలు అసంపూర్తి గా ఉన్న పనులను సర్పంచులు సెక్రెటరీ లు వెంటనే పూర్తి చేయాలని డి ఎల్ పిఓ వెంకటేశ్వర్లు సూచించారు ఈ సందర్భంగా డి ఎల్ పిఓ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అధివృద్ధియే లక్ష్యం గముందుకు సాగుతున్న క్రమంలో గ్రామంలో కార్యదర్శి సర్పంచులు గ్రామస్తుల తో సమిష్టిగా ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు.అలాగే మంమిండ్ల పల్లె గ్రామంలో పల్లె పకృతి వనం స్థలాన్ని పరిశీలించారు పనులపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈసందర్శనలో ఎంపిఓ గౌడ సురేష్ సర్పంచులు దారవత్ కిషన్ నేజి సిద్ధంగా రమేష్ కార్యదర్శి శ్రీనివాసరావు అవినాష్ పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల పదోన్నతులు,బదిలీలు నిర్వహించాలి



**నడికూడ,నేటిధాత్రి:** పిఆర్సీ అసంబద్దాలను సవరించాలి. పాఠశాలలో భౌతిక తరగతులు నిర్వహించాలి, కే జి బి వి ఉపాధ్యాయినుల వేతనాలు చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావులరమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం లో ఉపాధ్యాయుల పదోన్నతులు,బదిలీలు నిర్వహించకుండా కొన్ని ఏళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తూందని పేర్కొన్నారు. సమస్యల సాధనకు దశలవారీగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గత 12 ఏళ్లుగా అంతర్ జిల్లా బదిలీలు,ఎనిమిదేళ్లుగా ఉపాధ్యాయుల పదోన్నతులు, మూడేళ్లుగా సాధారణ బదిలీలు లేక ఉపాధ్యాయులు, విద్యారంగం తీవ్రమైన నష్టాలకు గురి అవుతుంది.అనేక సందర్భాల్లో గౌరవ ముఖ్యమంత్రి చేసిన హామీలు,వాగ్దానాలు ఆచరణలకు నోచుకోక మాటలకే పరిమితమవుతున్నాయి. ప్రభుత్వం ఒకవైపు ఉద్యోగులకు పదోన్నతి కల్పిస్తూ ఉపాధ్యాయుల విషయం లో నిర్లక్ష్య వైఖరి కనబరచడాన్ని టీపీటీఎఫ్ నిరసిస్తుంది. అదేవిధంగా ఇటీవల అమల్లోకి వచ్చిన వేతన సవరణలో ఏర్పడిన అనేక అసంబద్దాలను పరిష్కరించాలి. పీఆర్సీ కమిటీ సిఫారసు చేసిన 20 ఏండ్ల సర్వీస్ కు పూర్తి పెన్షన్ సౌకర్యం కల్పించాలి, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్స్ మరణించిన సందర్భంలో ఇచ్చే అంత్యక్రియల ఖర్చు రు.20,000/.లనుండి రు.30,000/.లకు పెంచాలి.ఇంకనూ విడుదల చేయాల్సిన సిపిఏ ఉత్తర్వులు విడుదలచేయాలి.అన్ని సంక్షేమ గురుకులాల్లో కేజిబివి లలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకు పీఆర్సీ వర్తించేలా శాఖ పరంగా ఉత్తర్వులు విడుదల చేయాలి.స్టాగనేషన్ ఇంక్రిమెంట్స్ 5 నుండి 10 కి పెంచాలి. లేదా స్కేల్ ను సవరించాలి.అన్ని యాజమాన్యల పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలి, మెడికల్ రియింబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలి.నాన్ రిఫరల్ ఆసుపత్రులలో కోవిడ్ చికిత్స పొందిన ఉపాధ్యాయుల మెడికల్ బిల్స్ కు రియింబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలి. చికిత్స పరిమితిని లక్ష రూపాయలనుండి ఐదు లక్షలకు పెంచాలి. అన్ని కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులలో హెల్త్ కార్డ్స్ ద్వారా ఉచితంగా నాణ్యమైన చికిత్స అందేవిదంగా చూడాలి. పాఠశాలలో విద్యార్థులకు భౌతిక తరగతులు నిర్వహించాలి. ఇందుకు గాను ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తగు రక్షణ చర్యలు చేపట్టాలి. సర్వీస్ పర్సన్స్ నియామకం చేపట్టాలి. కెజిబివిలలో గత సం. కాలంగా పనిచేస్తున్న 99 మంది పీజీసిఆర్టి,సిఆర్టీ లకు వేతనాలు వెంటనే చెల్లించాలి. సిపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ ను పునరుద్దరించాలి,2003 డిఎస్సీ వారికి పాతపెన్షన్ అమలు చేయాలి.ఉపాధ్యాయుల జెడ్ పి జి ఎఫ్ ఖాతాలను కొత్త జిల్లాలకు బదిలీ చేయాలి.హైకోర్ట్ సూచన మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు పొంది సర్వీస్ రూల్స్ ను ఏకీకృతం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలి.కాంట్రాక్ట్ జెఎల్స్ కు ఇచ్చినట్లుగానే కేజిబివి లలోని పీజీసీఆర్టీ, సీఆర్టీ లకు ఆయా స్కేలలో కనీసవేతనం ఇవ్వాలి.పై సమస్యల సాధనకు టీపీటీఎఫ్ మూడు దశల ఆందోళన కార్యక్రమం నిర్వహించడనికి నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి నోటీసు ఇవ్వననైనది.మొదటి దశ.18.8.2021 న తహాశిల్దార్ కార్యాలయాల ముందు నిరసన ప్రదర్శనలు.రెండవ దశ.28.8.2021 న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసన ప్రదర్శనలు మూడవ దశ. 9.9.2021న డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ముట్టడి.పై మూడు దశల ఆందోళన కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావులరమేష్ తెలిపారు

# యువ మోర్చా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఎన్నిక



**నెక్కొండ,నేటిదాత్రి:** భారత జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఎంపికను మండల పార్టీ అధ్యక్షుడు సింగారపు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు భారత జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్షుడిగా కక్కేలా అనిల్ కుమార్ గౌడ్ ను నియమించగా ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ సుధాకర్ గౌడ్ ను ఉపాధ్యక్షుడిగా సింగం దేవేందర్‌ను నియమించి వారికి నియామక పత్రాలను అందజేసి నట్టుగా భారత జనతా పార్టీ మండల అధ్యక్షుడు సింగారపు సురేష్ తెలిపారు. అనంతరం యువ మోర్చా అధ్యక్షుడు అనిల్ కుమార్ ఉపాధ్యక్షుడు సింగం దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన టువంటి జాతీయ నాయకుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి కి కొండేటి శ్రీధర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలపగా ముందు ముందు మండలంలో యువతను అన్ని కోణాలలో ముందుండే విధంగా ప్రోత్సహిస్తూ ఉన్నటువంటి భారత జనతా పార్టీ మండల అధ్యక్షుడు సింగారపు సురేష్ కు మండల నాయకులు శ్రీరంగం శ్రీను, సుంకరబోయిన ఐలయ్య కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దయ్యాల వెంకన్న, బిజెపి మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజీవీబీ అందించే సేవలు ఖాతా దారులు వినియోగించుకోవాలి

**ఏపీజీవీబీ ఎఫ్ఎల్సి కౌన్సిలర్ యం ప్రేమ్ కుమార్**



**దామెర నేటిధాత్రి:** ఏపీజీవీబీ అందించే సేవలను ఖాతాదారులు వినియోగించుకోవాలని ఏపీజీవీబీ ఎఫ్ ఎల్ సి కౌన్సిలర్ ఎం ప్రేమ్ కుమార్ అన్నారు,మంగళవారం కోగిల్ వాయి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ బ్యాంకులో ఖాతా కలిగి ఉండాలని, ఖాతా కు ఆధార్ నెంబరు ఫోన్ నెంబరు అనుసంధానం చేసుకోవాలని, రైతులు పంట రుణాలను సంవత్సరం లోపు రెన్యువల్ చేసుకోవటం వలన తక్కువ వడ్డీ పడుతుందని వడ్డీ రాయితీ వస్తుందని, మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించడం వలన అధిక రుణాలు తీసుకోవచ్చని, ఏపీజీబీ లో బంగారంపై 70 పైసలతో అందిస్తున్నామని ఖాతాదారులు ఉపయోగించుకోవాలని,కేంద్ర ప్రభుత్వం అందించే ప్రధానమంత్రి జీవనజ్యోతి సురక్ష బీమా అటల్ పింఛన్ లో ప్రతి ఖాతాదారులు భీమ చేసుకోవాలన్నారు ఆన్లైన్ మోసాలకు గురికావద్దని అపరిచిత వ్యక్తుల కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వకూడదని,బ్యాంకు వారు ఎప్పుడు ఫోన్ చేసి ఏమి అడగరాని ఏదైనా సమాచారం ఉంటే బ్రాంచ్ కి వెళ్లి తెలుసుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మహేందర్ , రైతులు, మహిళా సంఘాల సభ్యులు, బ్యాంకు మిత్ర ,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**చిట్యాల,నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల కమండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శీలపాక రామదాసు మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపాన్ని తెలియజేస్తూ 25 కిలోల బియ్యాన్ని అందించడం జరిగిందని ఏ వై ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య మరియు జిల్లా అధ్యక్షులు పుల్ల ప్రేమ్ సాగర్ లు తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నె యుగేందర్ మండల కో కన్వీనర్ సరిగొమ్ముల రాజేందర్ పాము కుంట్ల తిరుపతి టీచర్ బొట్ల ఆనందం ముత్యాల మొగిలి నాయకుడు పుల్ల ప్రతాప్ మ్యాదరి సునీల్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లడుతున్న ఎమ్మెల్యే ఆరూరి

**కరీంనగర్ జిల్లా,జమ్మికుంట, నేటిధాత్రి:** జమ్మికుంట మండలంలో 23 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు అవసరమైన చర్యలు చేపట్టాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. జమ్మికుంట ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన వివిధ శాఖలు, ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న దళిత బంధు పథకాన్ని ఈ నియోజకవర్గం నుండి మొదలుపెడ్తున్న తరుణంలో జమ్మికుంట మండలంలో ప్రతి గ్రామంలో ఉన్న దళిత కుటుంబానికి ఈ పథకం అందేలా చూసే బాద్యత అధికారులపై, ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. మండలంలోని గ్రామాలకు ఎస్డిఎఫ్, ఈజీఎస్, దళిత కాలనీల అబివృద్దికి ప్రత్యేక నిధులు 25 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారంతో మంజూరు చేశామన్నారు. ఈ పనులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాడానికి అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారం ఉండాలని సూచించారు. ఇంకా గ్రామాల్లో పూర్తి కాని పనుల పై సమస్యల పైన గ్రామాల వారిగా అధికారులతో మాట్లాడుతా అన్నారు. పూర్తి చేయాల్సిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డే మమత, జడ్పీటీసీ శ్రీరాం శ్యామ్, పంచాయతీ రాజ్ శాఖ డీఈ మహేశ్వర్, ఎంపీడీఓ కల్పన, డిప్యూటీ తహసీల్దార్ సుమతీ, సూపరింటెండెంట్ రాజేంద్రప్రసాద్, పలు శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# టిబి మందుల పంపిణీ



**రాజోలి ,నేటిధాత్రి:** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన రోగులకు రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాలకొండయ్య టిబి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ టిబి రోగి మందులను క్రమం తప్పకుండా వాడాలని మందులతో పాటు పౌష్టిక ఆహారం తీసుకోవాలి అని ఆయన అన్నారు. క్షయ ను నిర్లక్ష్యం చేయవద్దని ఆయన అన్నారు. దగ్గు జ్వరం వచ్చిన వారు వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స చయించుకోవాలి అని ఆయన వివరించారు. 6నెలల వరకు ఉచితంగా టిబి మందులను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో టిబి సూపర్ వైజర్ జయప్రకాశ్,గురు బసయ్య, ఏ ఎన్ ఎమ్ లు శిరీష, శుభాసిని, ఆశా వర్కర్లు రామ లక్ష్మి, రాజేశ్వరి, శరమ్మ తదితరులు పాల్గొన్నారు.మ

# కరెంట్ షాక్‌తో మహిళ మృతి



**చిట్యాల(జయశంకర్ భూపాలపల్లి),నేటిధాత్రి:** ఇంట్లో బట్టలు ఆరవేస్తుండగా దండెం తీగకు ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ తగిలి మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఈ విషాదకరస సంఘటన మంగళవారం చిట్యాల మండలంలోని తిరుమలాపూర్ గ్రామ శివారు రామచంద్రాపూర్‌లో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. రామచంద్రపురం గ్రామానికి చెందిన సిరిపురం సరోజన (65) మంగళవారం సాయంత్రం తన ఇంటి ముందు బట్టలు ఆరవేస్తుండగా.. బట్టలు ఆరేయడానికి ఉన్న దండెం తీగకు కరెంట్ షాక్ పాస్ అవడంతో కింద పడిపోయింది. గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక దవాఖానకు తరలించగా పరిస్థితి విషమించి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతురాలికి భర్త కొమురయ్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# విచ్చలవిడిగా ప్రైవేటీకరణ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న**



**పాలకుర్తి:(జనగామ) నేటిధాత్రి:** కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి గత ఏడేండ్లనుండి నయా ఉదారవాద విధానాలు దూకుడుగా ప్రభుత్వ రంగ సంస్థలను విచ్చలవిడిగా ప్రైవేటీకరణ చేస్తోందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పాలకుర్తి సర్పంచ్ వీరమనేనియాకాంత రావు కు అందజేశారు.ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ రెండవసారి 2019లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం పట్టపగ్గాలు లేకుండా పార్లమెంటులో ఉన్న బలాన్ని ఉపయోగించి అనేక నిరంకుశ చట్టాలను రూపొందిస్తోంది అన్నారు.అందులో భాగంగానే వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేసి.ఆహార భద్రతను దెబ్బతీసే మూడు వ్యవసాయ చట్టాలు తెచ్చింది.పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నీరుగార్చి కార్మికులను బానిసత్వంలోకి నెట్టేందుకు తెచ్చినవి నాలుగు లేబర్ కోడ్లులను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాల నుండి వలసలను నిరోధించే కనీసం వంద రోజులైనా ఉపాధికి గ్యారంటీ ఇచ్చే ఉపాధి హామీ చట్టం లో వేతనాల చెల్లింపులో కులాల విభజనలు తెచ్చేందుకు కుట్ర పన్నుతోంది అన్నారు. చిన్న. మధ్య తరగతి మరియు రైతాంగానికి ఎంతో కొంత ఉపశమనం ఇస్తున్న ప్రస్తుత విద్యుత్ చట్టానికి. సబ్సిడీని ఎగ్గొట్టేందుకు విద్యుత్ సవరణ చట్టం తెస్తుందన్నారు. 2021 లో వచ్చిన సెకండ్ వేవ్తొ దేశ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైంది అని లాక్ డౌన్ తో ఉపాధి తీవ్రంగా దెబ్బతిందని. కోట్లాది మంది ఉద్యోగాలు కోల్పోయారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అనిల్ చౌహాన్. ఎల్ రమేష్. ఎల్ శ్రీకాంత్. బి సిద్దు. ఏం సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
04-08-2021 బుధవారం



# వాక్సిన్,మాస్కులతో కరోనా నుండి రక్షణ

## కోవాక్సిన్ రెండవ డోస్ తీసుకున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**దేశాయిపేట(వరంగల్ తూర్పు),నేటిధాత్రి:** మాస్కులు దరించడం,వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం,వాక్సిన్ వేసుకోవటం ద్వారా కరోనా నుండి రక్షించుకోవచ్చునని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు..ఈ రోజు దేశాయిపేటలోని ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కోవాక్సిన్ రెండవ డోసును తీసుకున్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ కరోనా కట్టడికై రాష్ట్రప్రభుత్వం,ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్దతో చర్యలు తీసుకుంటున్నారన్నారు..వైద్యరంగానికి ప్రత్యేక ప్రాదాన్యత ఇస్తున్నారన్నారు .వరంగల్ లో 2వేల కోట్లతో సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించే పనులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల శంకుస్థాపన చేసారన్నారు..కరోనా విషయంలో నిర్లక్ష్యం వ్యవహరించద్దని,మాస్కులు దరించడం,వాక్సిన్ వేసుకోవటం ద్వారా కరోనా నుండి కాపాడు కోవచ్చన్నారు..కరోనా పీడ అంతం అయ్యేంతవరకు ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని, ప్రభుత్వం కరోనా నివారణకు ప్రత్యేక దృష్టితో పనిచేస్తుంద న్నారు..ఈ కరోనా సమయంలో వైద్యులు,సిబ్బంది సేవలు వెలకట్టలేనివని,కరోనా కట్టడికి కృషిచేస్తున్న ప్రతీ ఒక్కరికి ఎమ్మెల్యే నరేందర్ కృతజ్ఞతలు తెలిపారు..ఈ సందర్భంగా కార్పోరేటర్లు కావటి కవిత రాజుయాదవ్, సురేష్ జోషి,డాక్టర్ భరత్ కుమార్,డాక్టర్ మనీష్ రెడ్డి,సిబ్బంది,ముఖ్య నాయకులు పాల్గొన్నారు..



# నేరాల నియంత్రణలో ప్రజలు భాగస్వాములు కావాలి

**వరంగల్ ,నేటిధాత్రి:** నేరాల నియంత్రించడంతో పాటు శాంతిభద్రతలను పరిరక్షించడంలో ప్రజలసైతం పరోక్షంగా భాగస్వాములు కావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ ప్రజలకు పిలుపునిచ్చారు.హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భాగస్వామ్యంతో నూతనంగా నెలకోల్పనడిన సి.సి.కెమెరాలను పోలీస్ కమిషనర్ హన్మకొండ పోలీస్ స్టేషన్ లో ప్రారంభించారు. సిటి బస్టాండ్ సెంటర్,కాంగ్రెస్ భవన్ జంక్షన్ ,అశోక్ హోటల్ జంక్షన్ , మాక్సీకేర్ హస్పటల్, ఎసియన్ మాల్, జె.ఎన్.ఎస్ గ్రౌండ్ వెళ్ళే ప్రదాన రోడ్డు మార్గాల్లో హన్మకొండ పోలీసుల పిలుపునందుకోని 30 సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. నూతనంగా ఏర్పాటు చేసిన సిసి కెమెరాలకు సంబంధించి దృష్యాలను పోలీసులు పరిశీలించే ఈ కెమెరాలను హన్మకొండ సిసి కెమెరాల కమాండ్ కంట్రోల్ రూం అనుసంధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూనేరాల నియంత్రించడంతో పాటు నేరస్తులను గుర్తించడంలో సిసి కెమెరాలు చాలా కీలకంగా నిలుస్తాయని, ఒక వేళ నేరం జరిగిన కొద్ది గంటల్లో నేరస్థులను పట్టుకోవడంతో పాటు వారి నేరాన్ని కోర్టుకో నిరూపించేందుకు సిసి కెమెరాలు ముఖ్య పాత్ర పోషిస్తున్నారయని. గత మూడు సంవత్సరాల నుండి రాష్ట్రంలో చైన్ స్నాచింగ్, దొంగతనాలతో పాటు ఇతర నేరాలను చాలా వరకు తగ్గుముఖం పట్టాయి. ఇందుకు కారణం ప్రజల భాగస్వాయ్యంతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలతోనే సాధ్యపడిందని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ ఇంచార్జ్ డి.సి.పి పుష్పా, హన్మకొండ ఏసిపి జితేందర్ రెడ్డి, హన్మకొండ ఇన్స్పెక్టర్ వేణుమాధవ, ఎస్.ఐలు పిరాజ్ కుమార్, రఘుపతి, జి.రాజ్ కుమార్ తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



వరంగల్ పోలీస్ కమిషనర్ డా.తరుణ్ జోషి

# పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసిన కేయూ ఎన్జీవోస్ సంఘం

**కేయూ క్యాంపస్,నేటిధాత్రి:** కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్.జి.ఓ సంఘం అధ్యక్షులు నాగాబెల్లి ఎల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని హన్మకొండలోని హరిత కాకతీయ హోటల్లో కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయలలో పనిచేస్తున్న బోధనేతర ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, నాలుగో తరగతి ఉద్యోగులకు సంబంధించిన అన్ని ఖాళీలను అంతర్గతంగా పని చేస్తున్నటైం స్కేల్, లంమ్సం, దినసరి ఉద్యోగుల వారితో భర్తీ చేయాలని, అసిస్టెంట్ రిజిస్ట్రార్, సూపరిండెంట్ ఖాళీల నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వల్లాల తిరుపతి, యూనస్ మొహమ్మద్, తోట ప్రభాకర్, సతీష్ బాబు, బుర నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ కృషి ఫలితంగా నేడు నాంపల్లి కోర్టు తుది తీర్పు



**హైదరాబాద్(నాంపల్లి కోర్టు),నేటిధాత్రి:** టిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమకారులకు అండగా ఉన్నారు ఉద్యమ సమయంలో 2013 సంవత్సరంలో హన్మకొండ శ్రీదేవి ఎషియాన్ మాల్ పై ముట్టడి చేసారని పెట్టిన సుమెటో కేసును ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో కోర్టు ఎత్తివేసిందాని హర్షం వ్యక్తం చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ .తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సమైక్య రాష్ట్రంలో ఉద్యమకారులపై కేసులు పెట్టి జైలు పాలు చేసిన అప్పటి సమైక్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం .2013 సంవత్సరం లో స్వరాష్ట్ర సాధనకై ఉద్యమంలో భాగంగా హన్మకొండ ఎషియాన్ శ్రీదేవి మాల్ ను ముట్టడించిన నేపథ్యంలో పోలీసులు పలు సెక్షన్ల క్రింద సుమెటో కేసు నమోదు చేసిన నేపథ్యంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్తో పాటు మొత్తం11మంది ఉద్యమ కారులు కోర్టు చుట్టూ తిరుగుతున్న తరుణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి ఫలితంగా నేడు నాంపల్లి కోర్టు తుది తీర్పు కేసును ఎత్తి వేస్తున్నట్లు ప్రకటించింది.ఉద్యమ కేసులో భాగంగా ఈరోజు కోర్టుకి హజరైన వారు కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి,తక్కలపెల్లి రవీందర్రావు బోడా డిన్న కుసుమ క లక్ష్మీనారాయణ చాగంటి రమేష్ జూని దర్శన్ సింగ్ కంజర్ల మనోజ్ రై మున్నీసా బేగం కుమ్మరి లలిత సంకు నర్సింగ్ మహమ్మద్ ఫాజిల్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

సుబేదారి (వరంగల్ అర్బన్) నేటిదాత్రి : గ్రేటర్ 41వ డివిజన్ లో సీఎం ఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం పంపిణీ చేయడం జరిగింది. 41 వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే టిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను మంగళవారం లబ్ధిదారు లకు కార్పొరేటర్ అందజేశా రు. ఈ కార్యక్రమంలో వల్ల0దాసు ఏలీయా , అంబేద్కర్ ఐడియాలజీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు వల్లపు దాసు కృష్ణ, టిఆర్ఎస్ జిల్లా నాయకులు రమేష్, బిక్షపతి ,కె వెంకట్, రాజు, పాల్గొన్నారు.



# మెట్టుగుట్టపై టీఎన్జీవో సభ్యత్వ నమోదు

**కాజీపేట,నేటిధాత్రి:** కాజీపేట మండలంలోని మడికొండ మెట్టుగుట్టపై గల శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నేడు బుధవారం టీఎన్జీవో సభ్యత్వ నమోదును చేపట్టనున్నట్లు తెలంగాణ అర్చక ఉద్యోగ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి.నరేష్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అర్చక ఉద్యోగం సోదరులు అక్కడికి చేరుకొని, టీఎన్జీ వో సభ్యత్వ నమోదును చేయించుకోవాలని కోరారు. తదనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి మఖ్య అతిథిగా టీఎన్జీవో అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్, ఉమ్మడి వరంగల్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు ఆకుల రాజేం దర్, తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డివిఆర్ శర్మ తదితరులు హాజరుకానున్నారని తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లా అర్చక ఉద్యోగ సోదరులు,దూప దీప నైవేద్య అర్చకులు తప్పనిసరిగా హాజరు కాగలరని కోరారు.

# భారీగా గుట్కా పట్టివేత

**మహబూబ్నగర్ ,నేటిధాత్రి:** అక్రమంగా తరలిస్తున్న నిషేధిత గుట్కా ప్యాకెట్లను జడ్చర్లలో జిల్లా టాస్క్ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..నిషేధిత గుట్కా ప్యాకెట్లు తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో టాస్క్ఫోర్స్ పోలీలుసు జడ్చర్లలో తనిఖీలు చేపట్టారు. ఓ ఇన్నోవా వాహనంలో అక్రమంగా తరలిస్తున్న రూ.5 లక్షల 64 వేల విలువగల నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని ఓ వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఇన్నోవా వాహనాన్ని సీజ్ చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# దళిత మహిళ ఎస్సైపై లైంగిక దాడి

## దాడి చేసిన శ్రీనివాస్ రెడ్డిని వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలి

**వరంగల్ ,నేటిధాత్రి:** పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న దళిత మహిళ ఎస్సై పై లైంగిక దాడి చేసిన పోలీస్ అధికారి మరిపెడ ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి ని ఉద్యోగం నుండి వెంటనే తొలగించాలి మరియు అతనికి జీవిత ఖైదు విధించాలి అని హన్మకొండలోని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఆఫీసులో జిల్లా ఎస్ సి డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చాలా ఘోరమైన సంఘటనలు జరుగుతున్నాయి కానీ అన్నిటికంటే తీవ్రమైన బాధాకరమైన సంఘటన ఒక మహిళ పోలీస్ అధికారి విధులు నిర్వహిస్తున్న అదే పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ వో గా పనిచేస్తున్న మరో అధికారి డ్యూటీ పని మీద తనతో రావాల్సిందిగా కోరుతూ ఆ మహిళ ఎస్సై ఆయనను నమ్మి డ్యూటీ అనుకొని ఆయనతో వెళితే ఎవరు లేని ఫారెస్ట్ స్థలంలో ఆయన ఆమె మీద లైంగిక దాడి చేసినట్లుగా తెలుస్తోంది .ఇటీవలే వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించి ఒక నెల పీరియడ్ ప్రొహిబిషన్ ఉన్నకారణంగా ఎస్ హెచ్ వో లు ఉన్న పోలీస్ స్టేషన్లో పనిచేస్తుండగా ఇంతటి దారుణానికి ఒడిగట్టిన ఎస్ హెచ్ వో ను వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలి. ఆ యొక్క పోలీస్ స్టేషన్ వరంగల్ కమిషనరేట్ పరిధిలో లేనిది . తెలంగాణ రాష్ట్రంలో సిఎం పదేపదే దళితుల కోసం ఇంత చేసిన0, అంత చేసినం, చేయబోతున్నాము అని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు . కానీ ఈ రోజు ఒక మహిళ ఎస్ ఐ కె రక్షణ లేదు . ఇక సామాన్య ప్రజలను ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏం కాపాడుతారు. హోం శాఖ మంత్రివర్యులు నామమాత్రంగానే ఆయన విధులు నిర్వహిస్తున్నారు ఇప్పటికైనా హోం మంత్రి గారు మీకు రాజ్యాంగం కల్పించిన హక్కులు ఉపయోగించుకొని ఉద్యోగం నుంచి తొలగించి ఆయనకు జీవితఖైదు పడేంత వరకు, ఎఫ్ఐఆర్ చేసి చార్జిషీట్ మొదలుకొని కోర్టులో సాక్ష్యాల వరకు , ఆయనకు శిక్ష పడే వరకు కూడా హోం శాఖ మంత్రివర్యులు మరియు పోలీస్ సిబ్బంది తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలి. టీపిసిసి కార్యదర్శి అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఇంతటి దారుణానికి ఒడిగట్టిన శ్రీనివాస్ రెడ్డిని తక్షణమే విధుల నుంచి తొలగించాలి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని అన్నారు ఎల్కతుర్తి మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్రంలో ఇలాంటి రేపులు హత్యలు జరుగుతున్న కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఇలాంటి చర్యలు పునరావృతం అవుతున్నాయి దీనికి రాష్ట్ర ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదు అని మహేందర్ మాట్లాడినారు ఇప్పటి వరకు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని ఉంటే ఈ ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతం అయ్యే ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లనే మృగాళ్ల రెచ్చిపోయి ఆడపిల్లల్ని ఈ విధమైన దారుణాలు చేస్తున్నారు ఈ కార్యక్రమంలో రాజా సాయి అనిత తదితరులు పాల్గొన్నారు.



: డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల చైర్మన్

# ఎమ్మెల్యేలు..రాజీనామా చేయండి..!

- రంజుగా మారుతున్న రాజకీయం
- ఎమ్మెల్యేలకు హుజూరాబాద్ ఎఫెక్ట్
- ఉప ఎన్నికలతో నిధులు వస్తాయని డిమాండ్
- స్వరం పెంచిన ప్రతిపక్ష నేతలు
- సోషల్ మీడియాలో పోస్టులు వైరల్

**కాజీపేట,నేటిధాత్రి:** మాజీ మంత్రి ఈటల రాజేందర్ రాజీనామాతో జరుగనున్న హుజురాబాద్ ఉప ఎన్నిక ఎఫెక్ట్ జిల్లా ప్రజాప్రతినిధులపై పడింది. రాష్ట్రంలో కీలక పథకాలు హుజురాబాద్ నుంచి ప్రారంభించనుండడం, నిధులు, వరాల వర్షం కురుపిస్తుండడం, ముఖ్యమైన పదవులు హుజురాబాద్ కు చెందిన నాయకులకు దక్కుతుండడంతో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చేయాలనే డిమాండ్ క్రమంగా పెరుగుతోంది. మీరు రాజీనామా చేయండి నిధులు వస్తాయి... నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందనే స్వరం ఉమ్మడి జిల్లాలో ప్రతిధ్వనిస్తుంది. రాజీనామా చెయ్యండి ఉప ఎన్నికల్లో నిధులు వస్తాయి. మళ్లీ మీకే ఓటు వేసి గెలిపిస్తామనే మాటను ఓటర్ల పేరిట సోషల్ మీడియాలో పోస్టింగ్లు, షేరింగ్లు జోరందుకున్నాయి. ఈ అవకాశాన్ని అదునుగా అందిపుచ్చుకున్న ప్రతిపక్షాలు తమ స్వరాన్ని పెంచాయి. ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరురి రమేష్ లు రాజీనామా చేయాలనే డిమాండ్ పెరుగుతోంది.




### భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం...

హుజురాబాద్ ఉప ఎన్నిక పుణ్యమా అని వివిధ నియోజకవర్గాల నుంచి రాజీనామాల అంశం సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం సాగుతోంది. మీరు ఎన్ని రోజులు ఉన్నా నియోజకవర్గాల పరిస్థితి ఇంతేనని, మీరు రాజీనామా చేస్తే సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా నిధులు ఇస్తారని, అప్పుడైనా నియోజక వర్గం బాగుపడుతుందని ఎత్తి చూపుతున్నారు. మళ్లీ మిమ్మల్నే భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం అం టూ సెటైర్లు వేస్తున్నారు. మీరు రాజీనామా చేస్తే నియోజకవర్గాలు వేలాది కోట్ల నిధులతో అభివృద్ధి చెందుతాయని, నియోజకవర్గం రూపురేఖలు మారుతాయని సోషల్ మీడియా వేదికగా ప్రతిపాధిస్తు న్నారు. గతంలో ఎమ్మెల్యే గెలిస్తే అభివృద్ధి జరిగేదని, నేడు ఎమ్మెల్యే రాజీనామా చేస్తే అబివృద్ధి జరుగుతుందని, ఇదే కలికాలం కాబోలు అని సోషల్ మీడియా వేది కగా నియోజకవర్గ ప్రజలు సెటైర్ల వర్షం కురిపిస్తున్నారు.

### విమర్శ, ప్రతి విమర్శల యుద్ధం...

జిల్లాలోని ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలనే డిమాండ్ ఊపందుకుంటున్న నేపథ్యంలో అధికార టీఆర్ఎస్, ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు సోషల్ మీడియాలో విమర్శలు, ప్రతి విమర్శల యుద్ధం జరుగుతోంది. సోషల్ మీడియాలో ప్రతిపక్షాలు ఒక నియోజకవర్గ ఎమ్మెల్యే రాజీనామా చేయాలని పట్టుబడుతూ.. ఎన్నికల సందర్భంగా నిధులు వస్తే అక్కడే అభివృద్ధి అవుతుందని డిమాండ్ చేస్తుంటే అధికార టీఆర్ఎస్ తామేమీ తక్కువ తినలేదని బీజేపీకి చెందిన నలుగురు ఎంపీలు ఉన్నారు. వారు రాజీనామా చేస్తే దాదాపు 30నియోజకవర్గాలు బాగుపడతాయని కౌంటర్ ఇస్తున్నారు. హుజురాబాద్ ఉప ఎన్నికతో దాదాపు అన్ని జిల్లాలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కుతున్నాయి. ముఖ్యంగా రాజీనామాలు చేస్తే మళ్లీ గెలిపిస్తామనే ప్రచారం జోరుగా సాగుతోంది. మీ వల్ల నియోజకవర్గంలో అభివృద్ధి జరగడం లేదంటూ విమర్శలు సందిస్తున్నారు. రాజీనామాల అంశం ఎటువైపు దారి తీస్తుందోనని అధికార పార్టీ నాయకులు హైరానా పడుతున్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఎమ్మెల్యేలను ఎక్కడ కూడా అడ్డుకున్న దాఖలాలు లేకున్నా భవిష్యత్తులో ఇదే విధానం కొనసాగితే పరిస్థితులు ఎలా ఉంటాయోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




### సంక్షేమ పథకాలు అమలు అవుతాయా...?

తాము పదవులకు రాజీనామాలు చేస్తే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు అవుతాయా..? నియోజకవర్గాల వారీగా జరిగిన అభివృద్ధి ప్రతిపక్ష పార్టీల నేతలకు కనిపించడం లేదా..? అని పేర్కొంటూ అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు ఒక్కసారిగా ప్రతి విమర్శలు చేస్తున్నారు. రాజీనామా చేస్తేనే పథకాలు వస్తాయని ఎవరో చెప్పిన మాటలను ప్రచారం చేస్తూ ఎమ్మెల్యేలపై దుమ్మెత్తి పోయడంసమంజసం కాదని అధికార పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు సామాజిక మాధ్యమాల వేదికగా ప్రతి విమర్శలు చేస్తున్నారు. మా ఎమ్మెల్యేలు రాజీనామాలు చేస్తే మీ తాతకో... అవ్వకో పింఛన్లు వస్తాయా, కల్యాణలక్ష్మి పథకం అమలు అవుతుందా..? కేసీఆర్ కిట్లు అందుతాయా, గురుకుల పాఠశాలలో మీ పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందా, రైతుబంధు, రైతుబీమా, 24 గంటల విద్యుత్ సరఫరా ఉంటుందా..? ఇవన్నీ టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసినవి కావా అని ప్రతిపక్షాలపై ప్రతి విమర్శలు చేస్తున్నారు. కళ్ళు మూసుకొని విమర్శలు చేస్తే సరిపోదు. కళ్ళు తెరిచి చూస్తే అభివృద్ధి కనిపిస్తుంది. ఇక్కడ అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఒక్క రాష్ట్రంలోనైనా అమలు అవుతున్నాయా..? అని ధీటుగా స్పందిస్తున్నారు.

## బహుజనుల గర్జనను విజయవంతం చేయండి



హసన్ పర్తి నేటిధాత్రి హసన్ పర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో టిజిపిఎ జిల్లా సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చాతల్ల సదానందం హాజరై మాట్లాడుతూ రిటైర్డ్ ఐపిఎస్ డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నతమైన పదవిని తృణపాయంగా వదిలి బహుజనుల కష్టాలు తీర్చడానికి ప్రజాక్షేత్రంలోనికి రాబోవుచున్నారనితెలంగాణ రాష్ట్రంలోని బహుజనులబ్రతుకులు అంతంత మాత్రంగానే చాలా నిరుపేదలుగా జీవిస్తున్నారని వీరి బ్రతుకులు మారాలంటే బహుజనుల రాజ్యం రావాలని ఆర్ఎస్ పి ముఖ్యమంత్రి కావాలని అన్నారు.తేది 8-8-2021 రోజున ఎన్ జి కాలేజి మైదానం నల్లగొండ జిల్లా కేంద్రంలో బహుజన గర్జన మహాసభ జరుగుతుందని ఆర్ఎస్ పి ప్రజాక్షేత్రలోనికి రాజకీయ అరంగేట్రం చేస్తున్నాడని బహుజనుల బ్రతుకులు మారాలంటే మన పిల్లలు ఉన్నత చదువులు చదివి గొప్ప చదువులు ఇతరదేశాలలో చదువే అవకాశం రావాలంటే తెలంగాణ రాష్ట్రంలో నీలి రంగు జండా ఎగురడం కాయమని ఆశభావం వ్యక్తం చేశారు.తెలంగాణా రాష్ట్రంలోని టిజిపిఎ,టిఎస్పిఎ బహుజన నాయకులు, తల్లితండ్రులు లక్షలాదిగా, వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో టిజిపిఎ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు రుద్రరావు కుమారస్వామి ,ప్రధాన కార్యదర్శి సింగపురం అరవింద్,టిఎస్పిఎ రాష్ట్ర సహాయ కార్యదర్శి. ఈసంపల్లి సంజీవ. రాష్ట్ర నాయకురాలు కొల్లూరి రజిత, టిజిపిఎ అర్బన్ జిల్లా మహిళ వింగ్ అధ్యక్షురాలు మాచర్ల సుమలత,టిఎస్పిఎ అర్బన్ జిల్లా అధ్యక్షురాలు హన్మకొండ సుజాత తదితరులు పాలుగొన్నారు.

## రేషన్ కార్డులు పంపిణీ



నేటిదాత్రి కాటారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో పేద వర్గాలకు మంజూరైన రేషన్ కార్డులను కాటారం ఎంపీపీ పథకాన్ని సమ్మయ్య మంగళవారం పంపిణీ చేశారు కాటారం మండలం లోని 24 గ్రామ పంచాయతీలలో మంజూరైన 286 నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయడంతో కార్డుదారులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాటారం ఎంపీటీసీ తోట జనార్ధన్ కో ఆప్షన్ అజీజ్ తహసీల్దార్ తిప్పర్తి శ్రీనివాసరావు ఆర్ఐ భాస్కర్ నాయక్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ ఎంపీటీసీలు రవీందర్ రావు విజయ లక్ష్మి వివిధ గ్రామాల సర్పంచులు, పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం



చెన్నారావుపేట- నేటిధాత్రి:ఇన్నోవా వాహనంలో అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం, పటికను పట్టుకున్నట్లు చెన్నారావుపేట ఎన్ఐ శీలం రవి మంగళవారం తెలిపారు. మండలంలోని ఉప్పర పల్లి గ్రామానికి చెందిన వట్టే రవికిరణ్, అదే గ్రామానికి చెందిన డ్రైవర్ చిలపాక సాంబరాజులు ఇద్దరు కలిసి ఇన్నోవా వాహనంలో 18 బస్తాల్లో 9 క్వింటాళ్ల నల్ల బెల్లం, రెండు బస్తాల్లో 1 క్వింటాల్ పటిక ను మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలానికి సోమవారం రాత్రి అక్రమంగా తరలిస్తుండగా విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు లింగగిరి గ్రామ క్రాస్ రోడ్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. ఇన్నోవా వాహనంలో ఉన్న 9 క్వింటాళ్ల నల్ల బెల్లం, 1 క్వింటాల్ పటికను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే ఇన్నోవా వాహనాన్ని సీజ్ చేసి వట్టే రవి కిరణ్, డ్రైవర్ చిలపాక సాంబరాజు లపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై అనిల్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ జన్ను స్వామి, బాలాజీ, రామకృష్ణ, రాము, క్రాంతి , పూలమ్మ, తదితరులు పాల్గొన్నారు

## గౌడ జన హక్కుల పోరాట సభకు తరలి రండి



కొడకండ్ల:(జనగామ) నేటిధాత్రి,ఈ నెల 5న జనగామ జిల్లా కేంద్రంలోని ఏ బి వి జూనియర్ కళాశాలలో ఉదయం 10 గంటలకు గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా స్థాయి ప్రతినిధుల సమావేశానికి తరలివచ్చి సభను జయప్రధం చేయాలని కొడకండ్ల మండల గౌడ జన హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షులు మెరుగు సోమేశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారంమండల కేంద్రంలోని కంఠమహేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సోమేశ్వర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు యేలికట్టె విజయ్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మూల వెంకటేశ్వర్లు గౌడ్, రాష్ట్ర కార్యదర్శి కమ్మగాని పరమేశ్వర్ గౌడ్ ,రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి గిరగాని సమ్మయ్య గౌడ్ ,రాష్ట్ర సహాయ కార్యదర్శి తాళ్లపెల్లి ఉప్పలయ్య గౌడ్, పాల్గొంటారని అన్నారు. గౌడ గీత కార్మికులకు ఎదురవుతున్న సమస్యలపై ఈ సమావేశంలో ప్రత్యేకంగా చర్చిస్తారని, అధ్యక్షుడు పల్లె అనిల్ కుమార్ గౌడ్ , తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నర్మెట శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు గుర్రం ప్రభాకర్ గౌడ్, కోల నరేష్ గౌడ్, దేశగాని హరగోపాల్ గౌడ్, నర్మెట శేఖర్ గౌడ్, బాల్నే వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి



నేటిదాత్రి కాటారం ఆమాజీ అడిషనల్ డిజిపి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఈనెల 8న నల్గొండ జిల్లాలో బిఎస్పి పార్టీ లో చేరుతున్న సందర్భంగా అక్కడ జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఎస్పి పార్టీ మంథని నియోజకవర్గ అధ్యక్షుడు రమిళ్ళ రాకేష్ పిలుపునిచ్చారు. ప్రమాదంలో ఉన్న భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే రాబోయే పార్లమెంట్ , అసెంబ్లీ ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాకేష్ అన్నారు.ఆరున్నర సంవత్సరాల సర్వీసు ఉండగానే బహుజన సమాజాన్ని కాపాడడం కోసం తన ఉన్నత ఉద్యోగాన్ని వదులుకున్న మాజీ అడిషనల్ డీజీపీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ త్యాగాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని ఈ నెల 8న నల్గొండ జిల్లా లో జరగబోయే భారీ బహిరంగ సభ లక్షలాదిగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## బావిలో పడి వృద్ధురాలు మృతి



శాయంపేట, నేటిధాత్రి: శాయంపేట మండల కేంద్రానికి చెందిన బాసాని లక్ష్మి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూమంగళవారం కడుపులో నొప్పిగా ఉందని భర్తతో తెలుపగా మందులు తీసుకు వచ్చే సరికి బావిలో పడి మృతి చెందిన వృద్ధురాలు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట మండల కేంద్రానికి చెందిన బాసాని లక్ష్మీ నరసింహ స్వామి, భార్య బాసాని లక్ష్మితో కలిసి నివాసముంటున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా బాసాని లక్ష్మి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటోంది, మంగళవారం ఉదయం 11గంటలకు భర్త లక్ష్మీ నరసింహ స్వామితో కడుపులో నొప్పిగా ఉందని తెలియడంతో మందులు తీసుకురావడానికి వెళ్లి తిరిగి లాగా భార్య కనబడలేదు, చుట్టుపక్కల ఇండ్లలో ఎక్కడ చూసినకనపడలేదు, దాంతోఇంటి వద్ద ఉన్న బావిలో చూడగా బావిలో పడిబాసాని లక్ష్మి 58 మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు విచారణ కొనసాగుతుంది.

## మండలంలో వ్యాప్తి చెందుతున్న వైరస్



శాయంపేట, నేటిరాత్రి: శాయంపేట మండలంలో తిరిగి వ్యాప్తి చెందుతున్న కరోనా వైరస్ ప్రభావంతో పలువురు మృతి చెందగాప్రత్యేక కరోనా టెస్టింగ్ క్యాంప్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన డిఎమ్హెచ్ఓ చల్లా మధుసూదన్. గత కొద్ది రోజులుగా తగ్గుముఖం పట్టిన కరోనా వైరస్ ప్రభావం గత 5 రోజులుగా నమోదవుతున్న పాజిటివ్ కేసులు మృత్యువు పరిగణలోకితీసుకొని శాయంపేట మండలం లోని ఎస్సీ కాలనీలో ప్రత్యేక కరోనా నిర్ధారణ క్యాంపును నిర్వహించగా వరంగల్ రూరల్ డిఎంహెచ్ఓ డాక్టర్ చల్ల మధుసూదన్ సందర్శించి మృత్యు గల కారణాలపై విచారణ చేపట్టి వైరస్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు సలహాలు చేశాంగత 6 రోజులలోనే శాయంపేట గ్రామపంచాయతీ పరిధిలో 38 కేసులు నమోదు కాగా, పెద్దకోడేపాకలో 20 కేసులు నమోదయ్యాయి. ఇతర గ్రామాలలో కూడా కేసులు నమోదవుతున్నాయి వాటి సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ మండలంలో వైరస్ తిరిగి వ్యాప్తి చెందుతుంది. అధికారులు ప్రజా ప్రతినిధులు వైరస్ కట్టడికి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. శాయంపేట మండలంలోమంగళవారం నిర్వహించిన160 కరోనా టెస్టుల్లో 15 పాజిటివ్గా వైద్యులు నిర్ధారించారు.శాయంపేట 8, పెద్దకోడేపాక 8, నేరేడుపల్లి గ్రామానికి చెందిన 1 పాజిటివ్ రాగా పలు సూచనలు జాగ్రత్తలు చేసి ఇంటి వద్దనే మందులు అందజేసి చికిత్స అందిస్తున్నట్లు మండల ఆరోగ్య వైద్య అధికారి డాక్టర్ నాగ శశికాంత్ తెలిపారు. ప్రతి ఒక్కరు మాస్కులు ధరించి భౌతిక దూరాన్ని పాటిస్తూ తరచుగా చేతులు శుభ్రం చేసుకోవాలని మండల ఆరోగ్య విస్తరణాధికారి వెంకటేశ్వర శర్మ అన్నారు.

## రేషన్ కార్డులను పంపిణీ



శేరిలింగంపల్లి,నేటిధాత్రి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా నూతన ఆహార భద్రత కార్డులను మంజూరు చేయడం పట్ల లబ్ధిదారుల సంతోషాలకు అవధులు లేవని హాఫీజ్ పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజితజగదీశ్వర్ గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అర్హులైన పేదలకు మంగళవారం హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో మంజూరైన సుమారు 600 కార్డులను హాఫీజ్ పేట్ వార్డ్ కార్యాలయంలో, శాంతి నగర్ మహిళ భవన్ లో లబ్ధిదారులకు మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ తో కలిసి స్థానిక కార్పొరేటర్ పూజితజగదీశ్వర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు నల్ల సంజీవ రెడ్డి, బల్లింగ్ యాదగిరి గౌడ్, హాఫీజ్ పేట్ డివిజన్ టీఆర్ఎస్ గౌరవ అధ్యక్షుడు వాల హరీష్ రావు, వార్డ్ సభ్యులు కనకమామిడి వెంకటేష్ గౌడ్, నాయకులు నరేందర్ గౌడ్, శేఖర్ గౌడ్, రామకృష్ణ గౌడ్, సుదర్శన్, రవికుమార్, సయ్యద్ సత్తార్ హుస్సేన్, సయ్యాద్ సాదిక్, హుస్సేన్, సుధాకర్, సయ్యాద్ సాబేర్ హుస్సేన్, శాంతయ్, ప్రవీణ్, గోపాల్, శ్రీనివాస్ నాయుడు, మల్లేష్, లక్షణ, రంజాన్, సుధాకర్, లాలూ పటేల్, సుదేశ్, పద్మ రావు, రవి, అధికారులు వి.అర్.ఓ గోపాల్,లక్ష్మి,రేషన్ డీలర్లు కిషోర్, అభిమన్యు, జైపాల్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్లకు వినతిపత్రాలు



కాజీపేట,నేటిధాత్రి:కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు, ప్రైవేటీకరణ పేరుతో దేశాన్ని అమ్మే వ్యతిరేక విధానాలను వీడనాడాలని కోరుతూ దేశవ్యాప్తంగా సిఐటియు తలపెటైన కార్యక్రమాలకు పూర్తి మద్దతును తెలపాలని కోరుతూ మంగళవారం సీఐటీయూ నాయకులు కార్పొరేటర్లు విజయశ్రీ రజాలీ, జక్కుల రవీందర్ యాదవ్ లకు వినతి పత్రాలను సమర్పించారు. ఈనెల 9వ తేదీన సేవ్ ఇండియా డే పేరుతో తలపెట్టిన ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి కార్యక్రమానికి సహకరించాలని కోరగా కాంగ్రెస్ పార్టీ తరుపున పూర్తి మద్దతు ఉంటుందని సీఐటీయూ నాయకులకు కార్పొరేటర్లు హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చుక్కయ్య, సారంగపాని, గడ్డం అశోక్, మల్లేష్ యాదవ్, కుమార్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల ఆత్మహత్యలపై తీవ్ర కలత




కొత్తగా రాష్ట్రం ఏర్పాటు అయితే మన ఉద్యగాలు మనకు మన పరిపాలన మనకు అనే రీతిలో చదువు కున్న నిరోద్యోగులు ఊహించారు తీరా ఉద్యగాల మాట అటుంచి తమ పిల్లలు ప్రయోజకులై తారని భావించిన తల్లి తండ్రుల కు బాజా బజంత్రీలు మ్రోగే గుడులో చావు తప్పెట్ల రాగాల చప్పుడు వినాల్సివస్తుందని ఊహించలేద ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనారిటీ. విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సాదిక్ ఒక ప్రకటనలో చదువు కున్న నిరుద్యోగుల ఆత్మహత్య లపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని భావించి స్వరాష్ట్రం సాధించుకున్న మని సంభర పడే పరిస్థితులో ఆత్మహత్య ల పరంపర చూస్తుంటే భాద కలుగుతుందని పేర్కొన్నారు. దరిమిల రాష్ట్రంలో ఏదో ఒక జిల్లాలో నిరుద్యుగుల ఆత్మహత్య ల వార్తను వినాల్సివస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువత తమకు ఇంక ప్రభుత్వ ఉద్యోగాలు రావని నిరాశ తో ప్రభుత్వం యొక్క చేతకాని తనాన్ని చూపెట్టుతూ మరి లేటర్లు వ్రాస్తు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తంచేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఏదో ఒక జిల్లాలో మొన్న నిన్న ఈరోజు అనే విధంగా నిరుద్యోగ యూవకులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా తమ తల్లి తండ్రుల ను సైతం చెప్పకుండా ఆత్మహత్య ల పరంపర కొనసాగుతుందని ఈ దుస్థితి దేనికి సంకేతం అని సాదిక్ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై దుయ్యబట్టారు.తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకొని ప్రయోజకులు కావాలని కూలి నాలి అప్పు సప్పు కాయ కష్టం చేసి చదివిస్తే తుదకు ఆత్మహత్య ల రూపంలో తమ గూడు ముందర బాజా బజంత్రీలు కు బదులు చావు తప్పెట్ల రాగాల చప్పుడ వినాల్సివస్తుందని సాదిక్ ఆక్షేపించారు. తమ పిల్లల కల్యాణ ఘడియల బదులు చావు ఘడియల రాగాలు వినాల్సివస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యగాలు నోటిఫికేషన్లు విడుదల చేసి భర్తీ ప్రక్రియ త్వరలోనే చేపట్టాలని సాదిక్ ఈ సంధర్బంగా ప్రభుత్వాన్ని కోరారు.

## పోటీ చేసేది కొండా దంపతులే..!

**డెస్క్,నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న కొండా దంపతులు భూపాలపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చర్లపల్లి శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోల్లపల్లి తిరుపతి, కొండా యువసేన మండల అధ్యక్షుడు వేముల కిరణ్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు బోల్లపల్లి అజయ్, కాంగ్రెస్ పార్టీ చింతలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు లడే సమ్మారావు, కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి టౌన్ అధ్యక్షుడు బాపురావులు తెలిపారు. మంగళవారం రోజున మండల కేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా భూపాలపల్లిని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కొండా దంపతులు పట్టుబట్టడంతో నాటి ముఖ్యమంత్రి వైయస్సార్ భూపాలపల్లి నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఏ ఐ ఎఫ్ బి నాయకులతో కాంగ్రెస్ పార్టీ సమావేశాలు ఏర్పాటు చేయడంలో ఆంతర్యమేమిటని వారు జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్ రెడ్డిని ప్రశ్నించారు. గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో, భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలను కొండా దంపతులకు ఇచ్చారని, పార్టీ పూర్వ వైభవం కోసం అహర్నిశలు పాటుపడుతూ, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కొండా దంపతులకే భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలను అప్పగించాలని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ నాయకులు కోరుకుంటున్నారని వారు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి భూపాలపల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అయోమయానికి గురిచేసే విధంగా వర్గ పోరుకు తేర లేపెందుకు కుట్రలు చేస్తున్నాడని మండిపడ్డారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు కొండా దంపతుల నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, కొండా దంపతుల రాకతోనే భూపాలపల్లికి పట్టిన శని వదులుతుందని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడికి మతిభ్రమించి పిచ్చి లేచినట్లుగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. పార్టీ అధిష్టానం అనుమతి లేకుండానే ఏ ఐ ఎఫ్ బి నాయకులతో కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పరువు తీస్తున్నాడని మండిపడ్డారు.

## రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన పోలీసులు



జనగాం నేటిధాత్రి రఘునాధపల్లి పోలీసుల అధ్వర్యంలో ఎర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వెస్ట్ జోన్ డి.సి.పి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఘన్పూర్ వైభవ్ గైక్వాడ్ ముందు రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెడ్ క్రాస్ జనగాం జిల్లా శాఖ పర్యవేక్షణలో ఎర్పాటు చేసిన ఈ శిబిరం లో రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని యువత స్వచ్చందంగా ముందు వచ్చి రక్తదానం చేశారు. ఈ శిభిరంలో రక్తదానం చేసిన యువతకు డి.సి.పి ఎ.సి.పి చేతుల మీదుగా సర్టిఫికేట్ మరియు పండ్లను అందజేసారు. ఈ కార్యక్రమములో జనగాం రూరల్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్, ఎస్.ఐ రాజేష్ నాయక్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## కొడుకును చంపిన తండ్రి అరెస్ట్

వివరాలు వెల్లడించిన ఏసీపీ గొల్ల రమేష్



పాలకుర్తి:(జనగామ) నేటి ధాత్రి,మండలలోని దర్దేపల్లి గ్రామంలో ఈనెల ఒకటవ తేదీన మెరుగు రాజు అనే వ్యక్తి ని తండ్రే హత్య చేశాడని ఏ.సి.పి గొల్ల రమేష్ మీడియా ముందు వివరాలు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని సి.ఐ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో హత్య చేసిన వ్యక్తి అరెస్టు వివరాలను తెలిపారు. వివరాల్లోకి వెళితే, మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన మెరుగు రాజు అనే వ్యక్తి మద్యానికి బానిసై విచ్చలవిడిగా తిరుగుతుండేవాడని. గతంలోనే భార్య విడాకులు ఇచ్చి వెళ్ళిపోగా ఒంటరిగా తల్లిదండ్రులతో కలిసి ఉండేవాడని,కూలి పనులు చేసుకుంటూ వచ్చిన డబ్బులతో మద్యం సేవిస్తూ విచ్చలవిడిగా తిరుగుతూ తల్లిదండ్రులను వేధిస్తూ ఉండేవాడని అన్నారు. ఈ క్రమంలోనే ఒకటవ తేదీన రాత్రి మద్యం మత్తులో ఇంకా మద్యం సేవించడానికి డబ్బులు కావాలని తండ్రి సమ్మయ్య తో గొడవ పడగా ఇద్దరి మధ్య పెనుగులాట జరిగింది అన్నారు. ఈ పెనుగులాటలో తండ్రి సమ్మయ్య రాజు తలపై వెదురు కర్రతో కొట్టడంతో తలకు గాయమై అధిక రక్తస్రావం జరుగగా అక్కడికక్కడే మృతిచెందాడని అన్నారు.మృతుడి తల్లి కళమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలిపారు. మృతుడు రాజు తన తండ్రి సమ్మయ్యను ప్రతి రోజూ తాగి వేధింపులకు గురిచేసేవాడని అన్నారు. మృతుడి తండ్రి సమ్మయ్య తన కొడుకును చంపిన నేరం ఒప్పుకున్నాడని తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు.తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ చెడు అలవాట్లకు లోను కాకుండా చూడాలని అన్నారు. ఈ కేసును ఇంత తొందరగా చేదించిన పాలకుర్తిసీఐ చీరాలు,ఎస్సై వంశీకృష్ణ,ట్రైనీ ఎన్ఐలు ప్రవళిక,తాజుద్దీన్,పోలీస్ కానిస్టేబుల్ లను అభినందించారు.


www.netidhatri.com
నేటిధాత్రి
Webportal
You Tube
జర్నలిస్టులకు
ఆహ్వానం
నిజాల నిప్పు కణం–
వాస్తవాల దృశ్య రూపం
'నేటిధాత్రి' టీవీలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా
అన్ని ప్రాంతాల నుంచి విలేకరులు కావలెను.
జర్నలిజం మీద ఆసక్తి, అనుభవజ్ఞులైన వారు
సంప్రదించగలరు
కట్టా రాఘవేంద్రరావు
సీఈవో-నేటిధాత్రి టీవీ
8297779999, 9908658888

నేటిధాత్రి

# ఆగని అక్రమ ఎరువుల రవాణా

- పెద్ద ముత్తన్న మండలం నుండి మహారాష్ట్రకు యూరియా.
- కరువైన అధికారుల పర్యవేక్షణ, రెండు రోజులు తనిఖీలు చేసి చేతులు దులుపుకొని అధికారులు.
- ఫెర్టిలైజర్ రికార్డు పరిశీలించి వదిలేసిన వైనం.
- నేటిదాత్రిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్న అధికారులు.




మంగళవారం 20--07-2021
ఫెర్టిలైజర్ మాఫియా
భారీగా అంత రాష్ట్రాలకు యూరియా

**మహాదేవపూర్,నేటిధాత్రి:** మండలంలోని ఫర్టిలైజర్ నుండి ఎరువుల అక్రమ రవాణా మూడు పూలు ఆరు కాయలుగా కాస్త జోరుగా మహారాష్ట్రకు ఎరువుల రవాణాను కొనసాగించడం జరుగుతుంది మండలంలోని రైతులకు మాత్రం ఎరువులు అందకపోవడంతో పక్క మండలాలు అలాగే పక్క జిల్లాలు ఆశ్రయించి అధిక ధర చెల్లిస్తూ కొనుగోలు చేయడం జరుగుతుంది. పెద్ద ముత్తన్న ఎరువులను అక్రమ రవాణా చేస్తున్నారని నేటిదాత్రి దినపత్రిక గత నెల 20వ తేదీ మంగళవారం రోజున ఫెర్టిలైజర్ మాఫియా భారీగా అంతర్ రాష్ట్రాలకు యూరియా అన్న శీర్షికను ప్రచురించడం జరిగింది. రైతు పక్షపాతి గా వ్యవహరిస్తూ రైతులకు ఎరువులు అందుబాటులో ఉండాలని అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని నేటి ధాత్రి తన అక్షరాలతో అధికార యంత్రాంగాన్ని కదిలించే ప్రయత్నం చేస్తున్న క్రమంలో నేటిదాత్రి పై షటిల్ ఐ సర్ మాఫియాతో కలిసిన అధికారులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. భూపాలపల్లి జిల్లా మహదేవ్పూర్ మండలం లోని 26 గ్రామపంచాయతీలో 25 ఎరువుల విక్రయ కేంద్రాలు ఉండగా అలాగే మండలంలో నీ రైతులకు డి ఏ పి యూరియా ఇలాంటి ఎరువులు అందుబాటులో ఉండే ఎందుకు ఫర్టిలైజర్ లతోపాటు సహకార సంఘం ఆధ్వర్యంలో విక్రయాలను చేపట్టడం జరుగుతుంది. మండలంలో ఎక్కువ శాతం రైతులు వరి ఉత్పత్తి సాగు చేయడం వలన మండలంలో ప్రతి రవి మరియు ఖరీఫ్ సీజన్లో 4,500 నుండి ఆరు వేల ఎకరాల వరి సాగు చేయడం జరుగుతుంది పక్క మండలాల కంటే ఎక్కువ శాతం మహదేవపూర్ మండలంలోనే వరి సాగు ఎక్కువ కావడం వలన రైతులు ఎరువుల పై పెద్ద మొత్తం ఆధారపడి ఉండడం జరుగుతుంది. ఇదిలా ఉండగా మండలానికి ఆనుకుని ఉన్న మహారాష్ట్ర రాష్ట్రంలో అక్కడి ప్రజలు వరి సాగు పై ఎక్కువ దృష్టి పెట్టకపోవడం పరిసర ప్రాంతాల నుండి మహారాష్ట్ర కబడ్డీ అలాగే అక్కడి వారు కూడా వరిసాగుపై దృష్టి సాధించడం వలన మహారాష్ట్ర రాష్ట్రంలో యూరియా డిఎపి లాంటి ఎరువులను తక్కువ మోతాదులో అందించడం రాష్ట్ర ప్రభుత్వానికి లోబడి మా రాష్ట్ర వాసులకు ఎరువులను అందించడం వలన వరి పంట ఎక్కువై ఎరువులు అందకపోవడంతో మండలంలోని ఫెర్టిలైజర్ యజమానులు అలాగే జిల్లా కేంద్రంతో పాటు పరకాలలో ఉన్నటువంటి ఎరువుల విక్రయదారులు యూరియా డిఎపి లను బ్లాక్ మార్కెట్కు తరలిస్తే లక్షల రూపాయలను సొమ్ము చేసుకోవడం జరుగుతుంది.

### ఫెర్టిలైజర్ రికార్డులను పరిశీలించారు,ఒక రోజు లాక్ రెండో రోజు ఓపెన్

ఫెర్టిలైజర్ మాఫియా పై నేటిదాత్రి ప్రచురించిన వరుస కథనాలు స్పందించిన అధికారులు మండలంలోని సూరారం గ్రామం లో వినాయక ఫర్టిలైజర్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించడం జరిగింది. యూరియా డిఎపి లను విక్రయించిన వివరాలు లేకపోవడంతో అధికారులు వినాయక ఫర్టిలైజర్ ను మూసివేసి తాళాలను తీసుకు వెళ్లడం జరిగింది కానీ మరుసటి రోజు అధికారులు తిరిగి యజమానికి తాళాలు అప్పజెప్పి ఫెర్టిలైజర్ ను నిర్వహించుకోవాలని చెప్పడం ఫెర్టిలైజర్ యజమాని యధావిధిగా షాపులు నడుపుకోవడానికి జరుగుతుంది. అధికారులకు రికార్డుల్లో నమోదు లేకుండా యూరియాను ఏక్కడికి తరలించారు యూరియా తీసుకున్న వారు ఎవరు దీనిపై ఇలాంటి సమాధానం లేకపోవడమే ఫెర్టిలైజర్ లు మూసి వేయడం జరిగింది కానీ ఫెర్టిలైజర్ పై చర్యలకు ఆదేశించు కుండా వదిలిపెట్టడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### అధికారుల పర్యవేక్షణ లోపమే అక్రమ ఎరువులు రవాణాకు కారణం.



నేటిదాత్రి ప్రచురించిన యూరియా మాఫియా కథనాలు వాస్తవాలుగా వెలుగులోకి వచ్చాయి కానీ అధికారులు మాత్రం యూరియా అక్రమ రవాణాపై నిఘా పెట్టకపోవడం పర్యవేక్షణ లోపం కారణంగానే మరింత ఎరువుల అక్రమ రవాణాకు పునాదులు వేసినట్లుగా కనబడుతుంది. దీనికి నిదర్శనం సూరారం గ్రామం లో నీ వినాయక ఫర్టిలైజర్ ఎరువుల విక్రయాలను రికార్డు చేయకపోవడం అలాగే ఈనెల 28వ తేదీన ఏపీ 36 వై 3178 నంబరు గల వాహనంలో నలభై యూరియా బస్తాలు మహారాష్ట్ర కు అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని స్వయంగా అధికారులే అదుపులోకి తీసుకోవడం జరిగింది. కళ్లకు కట్టినట్టుగా సాక్షాలు ఉన్నప్పటికీ మండలంలోని 25 ఫెర్టిలైజర్ లలో వ్యవసాయ అధికారులు ఇప్పటి వరకు యూరియా డిఎపి లకు సంబంధించిన విక్రయాలు వాటి వివరాలను తనిఖీలు చేయకపోవడం మండలంలో యూరియా డిఎపి కొరత లేదనే విధంగా అధికారులు వ్యవహరించడం జరుగుతుంది. రెండు రోజుల పాటు అధికారులు ఫర్టిలైజర్ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసినట్టుగా అంతర్రాష్ట్ర వంతెన మీద నిఘా ముమ్మరం చేసినట్లు చేసి చేతులు దులుపుకున్నారు. పెద్ద మొత్తంలో యూరియా అంతర్రాష్ట్ర నికి తరలిస్తున్న ప్పటికీ కంటి లేజర్ ల పై నిఘా ఉంచకపోవడం వ్యవసాయ అధికారులు ఫెర్టిలైజర్ యజమానులతో కుమ్మక్కై నట్లు కళ్లకు కట్టినట్టుగా అర్థమవుతుంది.

### నేటిధాత్రి పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్న వ్యవసాయ అధికారులు.

అక్షరాన్ని నమ్ముకొని పేద ప్రజలు రైతుల పక్షాన నిర్భయ వార్తలను ప్రచురించే నేటి ధాత్రి పై వ్యవసాయ శాఖ అధికారులు అధికారి దగ్గర కాసులకు ఆశ పడ్డారని తప్పుడు ప్రచారాలు బురదజల్లే ప్రయత్నం చేయడం జరుగుతుంది నేటిదాత్రి దినపత్రికలో వ్యవసాయ శాఖ నిర్లక్ష్యంతోనే ఫెర్టిలైజర్ మాఫియా పురుడుపోసుకుంది అని వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం వలన మండలంలోని అమాయక రైతులకు పదహారు వందల యాభై రూపాయల కు ఒక డి ఏ పి అలాగే 250 రూపాయలకు అందుబాటులో ఉండే ఒక యూరియా ఆరు వందల నుండి వెయ్యి రూపాయల వరకు బ్లాక్ మార్కెట్ లో స్థానిక రైతులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అమాయక మండల రైతులకు అందాల్సిన యూరియాను మహారాష్ట్రకు తరలిస్తున్నారని నేటిదాత్రి గత నెల 20 తేదీన ఫెర్టిలైజర్ మాఫియా మహారాష్ట్రకు తరలిస్తున్న భారీ యూరియా అనే కథనంతో పాటు గత నెల 24వ తేదీన రైతన్న భరోసా వరిసాగు ఉత్పత్తి ఆసరా చెరువులు అనే శీర్షికలో ఎరువుల తిప్పలు వ్యవసాయ అధికారుల సూత్రధారులు. అనే కథనానికి నేటి ధాత్రి ప్రచురించడం జరిగింది నేటిదాత్రి లో యూరియా అక్రమ రవాణాపై వస్తున్న కథనాలను జీర్ణించుకోలేక ఇటు ఫర్టిలైజర్ యజమానులు వ్యవసాయ అధికారులు కలిసి నేటి ధాత్రి వార్తా కథనాలు ప్రచురించకుండా ఉండేందుకు తమ దగ్గర డబ్బులను అడగడం జరుగుతుంది అని అసత్య ప్రచారాలను చేస్తూ నేటి ధాత్రి పై బురదజల్లే ప్రయత్నం చేయడం జరుగుతుంది. కానీ నేటి ధాత్రి దిన పత్రిక మాత్రం ప్రజల సమస్యలను అక్షర రూపం దాల్చి ఇప్పటికే మండలంలో ఎన్నో ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించే దిశలో రూపుదిద్దిన ఏకైక పత్రిక నేటి ధాత్రి అని మండల ప్రజలు అధికారుల చెప్పుడు మాటలకు వినకుండా ప్రజల పక్షమైన నేటిధాత్రి పత్రిక వైపే ప్రజలు ఉంటారు.

### జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి మండలంలో అక్రమ ఎరువుల అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలి.

మహాదేవపూర్ మండలం నుండి పెద్ద ఎత్తున ఎరువుల మహారాష్ట్రకు అక్రమ రవాణా చేస్తున్న ఫెర్టిలైజర్ లపై చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ఎరువుల అక్రమ రవాణాపై మండల వ్యవసాయ అధికారులు ఫెర్టిలైజర్ యజమానులతో కుమ్మక్కై అక్రమ రవాణా కొనసాగిస్తున్నారని ఎరువులు అక్రమ రవాణా చేయడం వలన స్థానిక రైతులకు ఎరువులు ఈ సమయంలో అందుబాటులో లేకపోవడం వలన పంటలు నష్టం వాటిల్లే ఈ పరిస్థితికి దారి తీస్తుందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి ఫెర్టిలైజర్ లపై నిఘాను ముమ్మరం చేసి ఎరువుల అక్రమ రవాణాకు సహకరిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకొని ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని మండల రైతులు కోరుకుంటున్నారు.

### ఎరువులు అక్రమ రవాణా జరగకుండా అన్ని చర్యలు చేపడతాం.ఏ డి ఏ.శ్రీనివాస్.

మండలం నుండి పెద్ద ఎత్తున అంతరాష్ట్ర ఎరువుల అక్రమ రవాణా కొనసాగడంపై నేటి ధాత్రి మహదేవ్పూర్ వ్యవసాయ శాఖ ఎ డి ఎ శ్రీనివాస్ రాజు ను వివరణ కోరగా మండలం నుండి ఎరువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడం జరుగుతుందని ఇప్పటికే మండలంలోని అంతరాష్ట్ర వంతెన వద్ద తనిఖీలు నిర్వహించి పలు వాహనాలను వాటిలో మహారాష్ట్రకు తరలిస్తున్న యూరియా డిఎపి లను స్వాధీనపరచుకొని స్థానిక రైతులకు విక్రయించడం జరిగిందని అన్నారు. మండలంలోని ఫెర్టిలైజర్ లపై నిఘాను పెట్టడం జరిగిందని స్థానిక ఫెర్టిలైజర్ లు యూరియా డిఎపి ఎరువులను మహారాష్ట్రకు తరలిస్తున్నారని తెలిసిన వారి వద్ద ఆధారాలు దొరికిన వారి ఫెర్టిలైజర్ షాప్ లైసెన్స్ ను తక్షణమే రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. మాదాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తో చర్చించి ప్రతిరోజు అంతర్రాష్ట్ర వంతెనల మీద తనిఖీలు ఏర్పాటు చేయుటకు త్వరలో వారికి కోరడం జరుగుతుందని మండలం నుండి మహారాష్ట్ర ఎరువులను తరలించకుండా అన్ని విధాలా చర్యలు తీసుకొని స్థానిక రైతులకు ప్రభుత్వ నిర్ణీత ధరకే ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని శ్రీనివాసరాజు అన్నారు.

# మానవత్వాన్ని చాటిన మారేపల్లి మనోజ్



**శాయంపేట,నేటిధాత్రి:** ఆపదలో ఉన్న వృద్ధురాలికి సహాయం చేసి మానవత్వాన్ని చాటిన స్వేరో మారేపల్లి మనోజ్. శాయంపేట మండల కేంద్రానికి చెందిన స్వేరో మారేపల్లి మనోజ్ ఫణి నిమత్తం పరకాలకు వెళ్లి శాయంపేటకు తిరిగి వెళ్తున్న క్రమంలో రోడ్ పక్కన ధిన స్థితిలో ఉన్న వృద్ధురాలు స్థితిగతులు తెలుసుకొని, వృద్ధురలితో మాట్లాడి పండ్ల రసం భోజనం ఏర్పాటు చేసి సమీప బంధువుల ఇంట్లొ దుస్తులు తీసుకొచ్చి అమ్మ అనాధ వృద్ధాశ్రమం వారితో మాట్లాడి ఆశ్రమంలో చేర్పించటం కొరకు ఏర్పాట్లు చేయడంతో పలువురు స్థానికులు స్వేరో సైనికుడు మారేపల్లి మనోజ్ ను అభినందించారు.

# రానున్నది బహుజనుల రాజ్యమే

## బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చిర్ర శంకర్



**డెస్క్,నేటిధాత్రి:** రానున్నది బహుజనుల రాజ్యమే అని బీఎస్పీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు చిర్ర గంగాధర్ అన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలంలోని జగదేవ్ పేట, కొండాపూర్ వివిధ గ్రామాలకు చెందిన యువకులు బీఎస్పీ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీ తడగొండ నాగరాజు ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిర్ర శంకర్ పార్టీలోకి వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఎస్పి బలోపేతం చేయడం ద్వారానే బహుజనులకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని,రానున్న రోజుల్లో తమ పార్టీయే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 85 శాతంగా ఉన్న బహుజనులకు రాజ్యాంగ ఫలాలు అందించడమే బీఎస్పీ లక్ష్యం అని, జిల్లా వ్యాప్తంగా బీఎస్పీని బలోపేతం చేయడమే తమ ముందున్న కర్తవ్యమని అన్నారు. అనంతరం ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి తడగొండ నాగరాజు మాట్లాడుతూ ఆగస్టు 8వ తేదీన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పార్టీలో చేరుతున్న సందర్భంగా నల్గొండ ఎన్జీ గ్రౌండ్ లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బిరుదుల లక్ష్మణ్, కొత్తూరు శంకర్, జగదేవ్ పేట, కొండాపూర్ గ్రామాలకు చెందిన బచ్చల స్వామి, చెన్న శ్రీనివాస్ రమేష్, సుమన్, కుమారస్వామి వార్డు మెంబర్లతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

# మరో మూడు రోజులు వర్షాలుండవు

**హైదరాబాద్,నేటిధాత్రి:** హైదరాబాద్లో అక్కడక్కడ చిరు జల్లులు తప్పా సాధారణ వర్షపాతంగానీ, భారీ వర్షం గానీ కురిసిన దాఖలు లేవు. మరోవైపు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. నగరంలో సోమవారం సాధారణ ఉష్ణోగ్రత 30.4 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఐఎండీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ కె.నాగరత్నం తెలిపిన వివరాల ప్రకారం.. రానున్న రెండు, మూడు రోజుల వరకు నగరానికి వర్ష సూచన లేదన్నారు. ఈ వాతావరణ పరిస్థితిని బ్రేక్ మాన్‌సూన్ అంటామంది. వర్షాలు లేని కారణంగా ఉష్ణోగ్రతలు ఒకటి, రెండు డిగ్రీలు అధికంగా నమోదు కానున్నట్లు చెప్పారు. కాగా ఆగస్టు రెండో వారం నుంచి తెలంగాణ వ్యాప్తంగా వర్షలు కురిసే అవకాశం ఉందన్నారు. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల వివరాలను తెలియజేసింది. రాబోయే మూడు రోజుల్లో హైదరాబాద్‌లో గరిష్ట ఉష్ణోగ్రత 31 నుండి 33 డిగ్రీల సెల్సియస్‌గా కనిష్ట ఉష్ణోగ్రత 21 డిగ్రీల నుండి 23 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు కానున్నట్లు వెల్లడించింది. ఆదిలాబాద్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో మాత్రమే సోమవారం తేలికపాటి జల్లులు కురిశాయి. ఈ జిల్లాల్లో 10 మిల్లీమీటర్ల లోపు మాత్రమే వర్షపాతం నమోదైంది. ఇల్లెందు, భద్రాద్రి కొత్తగూడెంలో అత్యధికంగా 10.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# వృద్ధురాలికి అండగా నిలిచిన పోలీసులు



**మహబూబ్‌నగర్,నేటిధాత్రి:** మహబూబ్‌నగర్ పోలీసులు తమ సేవానిరతిని చాటుకున్నారు. నగదు, విలువైన కాగితాలు ఉన్న సంచిన పోగొట్టుకున్న వృద్ధురాలికి బాసటగా నిలిచారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఎలా ఉండాలో ఆచరణలో చూపించారు. వివరాల్లోకి వెళ్తే..జడ్చర్ల మండలం ఆలూరుకు చెందిన ఆశమ్మ అనే వృద్ధురాలు పని నిమిత్తం మంగళవారం కలెక్టర్ కార్యాలయానికి వచ్చింది. పని ముగించుకున్నాక అబ్దుల్ ఖాదర్ దర్గా వద్దకు వస్తూ అక్కడ తన సంచిని పోగొట్టుకున్నది. చుట్టుపక్కల వెతికినా దొరకపోవడంతో సమీపంలోనే ఉన్న పోలీసు ఠాణాకు వెళ్లి తన సంచిలో విలువైన పత్రాలు, డబ్బులు ఉన్నాయన్న విషయం చెప్పి ఫిర్యాదు చేసింది. ఎస్.హెచ్.ఓ. రాజేశ్వర్ ఆదేశాల మేరకు.. బ్లూ కోట్స్ పోలీసు కానిస్టేబుళ్లు శ్రీశైలం, కేశవులు వెంటనే స్పందించారు. దర్గా దగ్గరకు వెళ్లి సమీపంలోని ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి సంచిని గుర్తించి ఆశమ్మకు అప్పగించారు. అందులో ఉండాల్సిన ఇరవై వేల రూపాయల నగదు, తన ఇంటి డాక్యుమెంట్లు, సెల్ ఫోన్, ఆధార్ కార్డు అన్నీ ఉన్నాయని ముసలవ్వ ఆనందం వ్యక్తం చేసింది. సకాలంలో స్పందించి సాయమందించిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపింది.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రికి వినతి పత్రం

**కరీంనగర్ జిల్లా,జమ్మికుంట,నేటిధాత్రి:** టిఏజెఎఫ్ సంఘంలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీఏజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు దొగ్గల ప్రకాష్ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు వినతి పత్రం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ, జర్నలిస్టులుగా పని చేస్తున్న తమకు ప్రభుత్వం హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడంతోపాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం రాయితీ అవకాశం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా నివేశన స్థలాలు ఇప్పించడంతోపాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రిని కోరినట్లు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లాలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టిఏజేఎఫ్ పనిచేస్తుందని. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకొస్తే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.



దొగ్గల ప్రకాష్ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు వినతి పత్రం

పలు సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లగా.. మంత్రి కొప్పుల ఈశ్వర్ సానుకూలంగా స్పందించి. త్వరలోనే మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులకు వారు కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి నీల నాగరాజు, సహాయ కార్యదర్శులు అయిత రాధాకృష్ణ, కొల్లూరి నరేష్ సభ్యులు కన్నెబోయిన భద్రయ్య, రామంచ రాజేందర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటు

- జడ్పీటీసీ జోరుక సదయ్యసొసైటీ చైర్మన్ సంపల్లి నరసింహారావు
- దవాఖానల్లో నమ్మిన కార్యకర్తలను మోసం చేస్తూ శవాల మీద చిల్లర ఏరుకుంటున్న సత్యనారాయణ జాగ్రత్త



**మొగుళ్ళపల్లి,నేటిధాత్రి:** మండల కేంద్రంలో నిన్న మొగుళ్లపల్లి మండలంలోని అమ్మ గార్డెన్స్ లో ప్రతిపక్ష పార్టీ నాయకుడు గండ్ర సత్యనారాయణ రావు ఏర్పాటు చేసుకున్న వారి సమావేశంలో కొన్ని అనుచిత వ్యాఖ్యలు మా నాయకుడు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మిద చేయడం మేము తీవ్రంగా కాకుండా ఖండిస్తున్నాం. గెలిపించిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనే దృఢ సంకల్పం,అభివృద్ధి వైపు సాగుతున్న తెలంగాణ నవనిర్మాణంలో భాగస్వామ్యం కావాలనే తపనతో తెరాస పార్టీ కి వచ్చారు. గెలుపుకోసం నానా సంకలు నాకుతూ, పూటకో పార్టీ, ఎన్నికకో గుర్తు పెట్టుకుని మా నాయకుడు ఎవరిని మోసం చేయడం లేదు. ఏఐఎఫ్ బి పార్టీలో ఉంటూ స్వతంత్ర అభ్యర్థిగా చెప్పుకుని తిరుగుతున్న నువ్వు మా నాయకుడు గండ్ర వెంకటరమణ రెడ్డి విమర్శించే అర్హత లేదు.ఇల్లు అలుకంగానే పండుగ చేసుకుంటున్న మీ నాయకులను చూస్తే నవ్వొస్తుంది. ఏఐఎఫ్ బి లో ఉంటూ కాంగ్రెస్ చేరుతాని ప్రచారం చేసుకుంటా పబ్బం గడుపుతున్నావ్. అధికార పార్టీలో ఉన్న ఎంతో పారదర్శకంగా పాలన సాగిస్తున్న గండ్ర వెంకటరమణ రెడ్డికి ప్రజలు అండగా ఉంటున్నారని మరచిపోకండి. అధికారులను ఏజెంట్లు గా పెట్టుకునే స్వభావం నీది, నీ కార్యకర్తలది. వేల కోట్ల ఆస్తులు అని చెప్పుకుంటూ తిరుగుతున్న నీకు మరి ప్రతి సారి ఎన్నికల్లో పోటీ చేసే డబ్బు ఎక్కడినుంచి వస్తుంది. హన్మకొండ లో నీకు ఉన్న ఇళ్ళు, జాగలు, హైదరాబాద్ లో భూములు కూడా ప్రజలకు చెప్పు. తల్లిదండ్రుల వారసత్వంగ వచ్చిన ఆస్తులను పెంపు చేసుకుంటున్నారు .మీలా అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తు డబ్బులు వసూలు చేయడం లేదు. జెడ్పీ టీసీ జోరిక సదయ్య సొసైటీ చైర్మన్ సంపల్లి నర్సింగరావు అన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ పోలేని రాజేశ్వరరావు సర్పంచ్ల ఫోరం మండల ఉపాధ్యక్షులు దానబోయిన రాములు స్థానిక సర్పంచ్ మోట ధర్మారావు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బత్తిని శ్రీహరి సర్పంచులు గూడెపు శ్రీను కొంకటి అరవింద్ రాజేందర్ రెడ్డి నరెడ్ల రమాదేవి తిరుపతి ఏకం బ సుగుణ రామారావు సొసైటీ డైరెక్టర్లు గుండారపు తిరుపతి అప్పం భీమయ్య తదితరుల పాల్గొన్నారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999